## రేవంత్‌రెడ్డి ఎందుకు వెళ్లలేదంటే..?

- ఎస్‌ఎల్‌బీసీ సంఘటన వద్దకు రేవంత్ వెళ్లకపోవడంపై సోషల్ మీడియాలో చర్చ
- ఈ విమర్శలపై మంత్రి కోమటిరెడ్డి మీడియాతో స్పందన
- సీఎం వస్తే సెక్యూరిటీతోపాటు రెస్క్యూ ఆపరేషన్‌కు ఆటంకం
- దీన్ని అలుసుగా తీసుకుని రాజకీయం చేయడం మంచిది కాదని హితవు



**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :**
ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం లో ఎనిమిది మంది సిబ్బంది 14 కిలోమీటర్ల దూరంలో సొరంగంలో చిక్కుకొని పోయారు. కాగా వారిని రక్షించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాట్లను చేస్తున్నారు. అయితే ఎస్ఎల్ బీసీ టన్నెల్ ప్రమాదం జరిగిన ప్రాంతానికి సీఎం రేవంత్ రెడ్డి రాకపోవడానికి కారణం ఏంటని సోషల్ మీడియా లో జోరుగా చర్చలు జరుగుతున్నాయి. దీంతో సీఎంకు ప్రజల ప్రాణాల కంటే ఎన్నికల ప్రచారమే ముఖ్యం అయిందని. టన్నెల్ ప్రమాదంపై స్పందించకుండా రాజకీయాల కోసం ప్రచారంలో తిరుగుతున్నాడని బీఆర్ఎస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ విమర్శలపై ఈ రోజు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియాతో స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్, కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు టన్నెల్ వద్దకు రావడం లేదని ప్రశ్నిస్తూ రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ముగ్గురుమంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు, ఇతర అధికారులం అందరం ఇక్కడే ఉన్నామని ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి వస్తే సెక్యూరిటీతో పాటు రెస్క్యూ ఆపరేషన్ పనులకు ఆటంకం కలుగుతుందని రావడం లేదని దీనికి అలుసుగా తీసుకుని రాజకీయం చేయడం మంచి పద్ధతి కాదని కేటీఆర్ సంస్కారం నేర్చుకోవాలని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి చెప్పుకొచ్చారు.

## మేడిగడ్డ అంశంపై తీర్పు రిజర్వు

**హైదరాబాద్ - నీలగిరివార్త :**
మేడిగడ్డ అంశంపై కేసీఆర్ వేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది. మేడిగడ్డ కుంగిన వ్యవహారంపై భూపాలపల్లి కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కేసీఆర్, హరీష్ రావులు హైకోర్టులో సవాల్ చేశారు. లోయర్ కోర్టులో పిటిషన్ వేసిన రాజలింగమూర్తి చనిపోయాడని కోర్టుకు తెలిపారు కేసీఆర్ తరఫు అడ్వకేట్. అయితే, కేసు వేసిన పిటిషనర్ చనిపోయినా.. పిటిషన్ మెయిన్‌టేనబుల్ అని పీపీ వాదించారు. పిటిషనర్ చనిపోయినా లీగల్ హైర్‌ను ఇంప్లీడ్ చేసి మళ్లీ లోయర్ కోర్టుకు రిఫర్ చేయాలని ధర్మాసనాన్ని కోరారు పీపీ. అయితే, పీపీ వాదనలను వ్యతిరేకించారు కేసీఆర్ తరఫున లాయర్. లీగల్ హైర్‌ను ఇంప్లీడ్ చేయడం అనేది సమన్స్ కేసుకు మాత్రమే వర్తిస్తుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇది క్రిమినల్ పిటిషన్ కాబట్టి లీగల్ హైర్‌కు ఆస్కారం లేదన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం.. తీర్పును రిజర్వ్ చేసింది.

## కేసీఆర్‌పై మంత్రి సురేఖ సెటైర్

**హైదరాబాద్- నీలగిరివార్త :**



కేసీఆర్ తెలంగాణ అసెంబ్లీకి రాకపోవడంపై మంత్రి కొండా సురేఖ తనదైన శైలిలో సెటైర్ వేశారు. నిన్న జరిగిన భారత్–పాక్ క్రికెట్ మ్యాచ్‌లో కోహ్లీ బద్దలు కొట్టిన రికార్డును ప్రస్తావిస్తూ మాజీ సీఎంపై మంత్రి కొండా సురేఖ పలు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రజలకు అందుబాటులో లేకపోవడం పెద్ద రికార్డే కదా అంటూ సెటైర్ వేశారు. దుబాయ్ వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీం ఇండియా ఘన విజయం సాధించడం హర్షణీయమన్నారు. 6 వికెట్ల తేడాతో భారత్ బంపర్ విక్టరీ కొట్టిన విషయం అందరం టీవీలో చూసి సంబురపడ్డామన్నారు. 14 వేల రన్నులు కొట్టి విరాట్ కోహ్లీ రికార్డు బద్దలు కొట్టగా... మన రాష్ట్ర ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా దాదాపు ఈ 14 నెలల కాలంలో 14 రోజులు కూడా అసెంబ్లీకి రాలేదన్నారు. ప్రజా సమస్యలపై ప్రజలకి అందుబాటులో ఉండకపోవడం దేశ రాజకీయ చరిత్రలో పెద్ద రికార్డే కదా అంటూ ఎద్దేవా చేశారు. 14 వేల రన్నులు చేసిన విరాట్ కోహ్లీ ఒకవైపు వార్తల్లో పతాక శీర్షికలలో నిలిస్తే... 14 నెలలుగా ఇంకా విరాట పర్వం వీడని ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా వార్తల్లోకి ఎక్కడం ఆలోచించాల్సిన విషయం కాదా? అంటూ మంత్రి సురేఖ ట్వీట్ చేశారు.

## ప్రతిపక్ష హోదా అడిగితే వచ్చేది కాదు

మొదటిపేజీ తరువాయి..

సీఎం పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. సభలో వైసీపీ వ్యవహారశైలిపై మండిపడ్డారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పవన్ మాట్లాడుతూ.. శాసనసభలో గవర్నర్ ప్రసంగం సమయంలో ప్రతిపక్ష సభ్యులు వ్యవహరించిన తీరు సరైంది కాదన్నారు. గవర్నర్‌కు ఆరోగ్యం సరిగా లేకపోయినా ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్యక్రమాల గురించి చెప్పారని తెలిపారు. ఇప్పుడు అసెంబ్లీలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన అని చెప్పుకొచ్చారు. జనసేన కంటే ఒక్క సీటు ఎక్కువ వచ్చినా ప్రతిపక్ష హోదా వైసీపీకి వచ్చేదన్నారు. సభలో రెండో అతిపెద్ద పార్టీ జనసేన అని వైసీపీ గుర్తించాలన్నారు. 11 సీట్లు మాత్రమే ఉన్న వైసీపీకి ప్రతిపక్ష హోదా వస్తుందని ఎలా ఊహిస్తున్నారని ప్రశ్నించారు. ఈ ఐదేళ్లలో వైసీపీకి ప్రతిపక్ష హోదా రాదు అని.. అది నిశ్చయం అయిపోయిందని స్పష్టం చేశారు. ఈ 5ఏళ్ళు ప్రతిపక్ష హోదా తమకు రాదని వైసీపీ మానసికంగా ఫిక్స్ అయితే మంచిదని హితవుపలికారు. హోదా అనేది సీఎం , స్పీకర్ ఇచ్చేది కాదన్నారు. వైసీపీ హుందాగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు. వైసీపీ నేతలు సభకు వస్తే, ఆ పార్టీకి ఉన్న బలం బట్టి ఎంత సమయం కేటాయించాలో కేటాయిస్తారని తెలిపారు. డిప్యూటీ సీఎంగా నేనేమి బ్రేక్ చేయడం లేదు. ఉదయం గవర్నర్‌ను ఆహ్వానించే సమయంలో నన్ను పిలిచినా ప్రోటోకాల్ కాదని నేను సున్నితంగా తిరస్కరించా. ఓట్లు శాతం గురించి మాట్లాడే వైసీపీ నాయకులు జర్మనీకి వెళ్లిపోవచ్చు. మన దేశ నిబంధనల మేరకు వారికి ప్రతిపక్ష హోదా సాధ్యం కాదని స్పష్టం చేశారు. సనాతన ధర్మం కోసం తమిళనాడు ప్రభుత్వం కూడా పోరాడుతోందన్నారు. వక్ఫ్ బోర్డు ఉన్నప్పుడు సనాతన ధర్మం బోర్డు ఉంటే తప్పా అని ప్రశ్నించారు.

## చేసిన అభివృద్ధిని విస్మరించి విమర్శలా?

మొదటిపేజీ తరువాయి..

పెట్టినా విజయం సాధించే వరకు వదలరని ఆమె ఆర్ఎన్ఎతో మాట్లాడుతూ అన్నారు. తెలంగాణ పురోగించినట్లే దేశం కూడా ముందుకు సాగాల్సి ఉందన్నారు. మోదీ పదేళ్ల పాలనలో దేశానికి ఒరిగిందేమీ లేదని ఆమె అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేసి గుర్తింపు తీసుకుని వచ్చారని అన్నారు. తెలంగాణ బ్రాండ్ క్రియేట్ చేశారని అన్నారు. కానీ నేటి రేవంత ప్రభుత్వం కేసీఆర్‌పైనా బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల విమర్శలను రానున్న రోజుల్లో పార్టీ కార్యకర్తలే తిప్పికొట్టాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ సింహం లాంటిదని ప్రజల గుండెల్లో ఎప్పుడు రారాజుగా నిలుస్తుందన్నారు. ఆనాటి అభివృద్ధి సంక్షేమ పథకాలను బిఆర్ఎస్ కార్యకర్తలే తీసుకుని వెళ్లాలని ఎమ్మెల్సీ కవిత సూచించారు. తెలంగాణ రైతాంగం కోసం కాళేశ్వరం లాంటి భారీ సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి, కోటి ఎకరాలకు సాగునీరు అందించిందని అన్నారు. ఈ ప్రాజెక్టును సక్రమంగా వినియోగించుకోలేని నేతలు పాలకులుగా ఉన్నారని అన్నారు. రైతు బీమా, రైతుబంధు, 24 గంటల ఉచిత కరెంట్ సరఫరా చేస్తూ రైతన్నలకు అన్నం పెట్టిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. అయితే ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం రైతాంగానికి సున్నం పెడుతుందని ఎమ్మెల్సీ కవిత తీవ్రంగా మండిపడ్డారు. ఏటా కోటి ఉద్యోగాలు అంటూ మభ్యపెట్టి ఇప్పుడు మొహం చాటేస్తున్నారని మోడీపై విమర్శలు గుప్పించారు. ఈ విషయాలపై బీజేపీ నేతలను గ్రామాల్లో నిలదీయాల్సిన బాధ్యత తమ కార్యకర్తలపై ఉందన్నారు.

# ఈసారి ఎమ్మెల్యే కోటా!

- ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల
- మార్చి 3న నోటిఫికేషన్, 20న ఎన్నికలు
- మార్చి 10 నుండి నామినేషన్ల ప్రక్రియ
- 20న పోలింగ్, ఓట్ల లెక్కింపు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. తెలంగాణలో ఐదుగురి ఎమ్మెల్సీల పదవీకాలం ముగియనుంది. మార్చి 29 నాటికి ఐదుగురి ఎమ్మెల్సీల పదవీకాలం ముగియనుంది. తెలంగాణలో పదవీకాలం ముగిసే వారిలో సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ, శేరి సుభాష్‌రెడ్డి, ఎగ్గె మల్లేశం, మీర్జా రియాజుల్ హాసన్ ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. మహమూద్ అలీ, శేరి సుభాష్‌రెడ్డి, సత్యవతి రాథోడ్?లు బీఆర్?ఎస్? నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎగ్గె మల్లేశం మాత్రం కొద్ది నెలల క్రితమే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. మీర్జా సహన్ ఎమ్?ఐఎమ్? నుంచి ఎమ్మెల్సీలుగా ఉన్నారు. తాజా రాజకీయ పరిణామాలు, ఎమ్మెల్యేల సంఖ్య బలాన్ని పరిశీలిస్తే ఈ ఎన్నికల్లో నాలుగు సీట్లను అధికార కాంగ్రెస్, ఒక స్థానాన్ని ప్రతిపక్ష బీఆర్ఎస్ దక్కించుకునే అవకాశం ఉంది. తెలంగాణలోనూ ఐదుగురు ఎమ్మెల్సీలు పదవీ కాలం



ముగుస్తోంది. మహమ్మూద్ ఆలీ, సత్యావతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, యగ్గే మల్లేశం, మీర్జా రియాజుల్ హస్సేన్ పదవీ కాలం మార్చి 29తో ముగియనుంది. వీరిలో నలుగురు బీఆర్ఎస్ కు చెందిన వారు.. ఒకరు మజ్లిస్ కు చెందిన వారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి అత్యధిక స్థానాలు దక్కనున్నాయి. ప్రస్తుతం అసెంబ్లీలో బలా బలాల ఆధారంగా కాంగ్రెస్ పార్టీ మూడు స్థానాలను గెలుచుకునే అవకాశం ఉంది. ఒక సీటును మజ్లిస్ సాయంతో గెలుచుకోవచ్చు. అంటే బీఆర్ఎస్ ఒక్క సీటు లభిస్తుంది. పది మంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించడం ఆ పార్టీకి మైనస్. మజ్లిస్ కు కాంగ్రెస్ పార్టీ ఓ సీటు కేటాయించే అవకాశాలు ఉన్నాయి. అద్దంకి దయాకర్ , జీవన్ రెడ్డి, సామ రామ్మోహన్ రెడ్డి, నీలం మధు ముదిరాజ్, బస్వరాజ్ సారయ్య పేర్లు ప్రచారంలో ఉన్నాయి. బీఆర్ఎస్ తరపున ఎవరికి చాన్సిస్తారన్న దానిపై ఇంకా ఆ పార్టీలో ఎలాంటి చర్చ జరగడం లేదు. కేసీఆర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇక ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు కూటమికే దక్కనున్నాయి. యనమల, జంగా కృష్ణమూర్తి , డి.రామారావు, పి.అశోక్‌బాబు, తిరుమలనాయుడు పదవీకాలం మ్నుగుస్తోంది. వీరిలో ఒక్క జంగా కృష్ణమూర్తి తప్ప అందరూ టీడీపీకి చెందిన వారే. అయితే జంగా కృష్ణమూర్తి కూడా ఎన్నికలకు ముందు టీడీపీలో చేరారు. ఐదుగురు తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్సీల పదవి కాలం ముగుస్తోంది. ఇప్పుడు ఐదు ఎమ్మెల్సీ సీట్లు కూటమికే దక్కనున్నాయి. ఐదు సీట్లలో ఒకటి జనసేన పార్టీకి ఇంతకు ముందే ఖరారు చేశారు. జనసేన ప్రధాన కార్యదర్శి, పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు ఈ ఎమ్మెల్సీ సీటును ప్రకటించారు. తర్వాత ఆయనను మంత్రి వర్గంలోకి కూడా తీసుకోనున్నారు. బీజేపీకి ఏమైనా ఎమ్మెల్సీ సీట్లను కేటాయిస్తారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. ఇటీవల రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి రాజ్యసభ సీటును బీజేపీకి కేటాయించే అవకాశం ఉంటే.. మిగిలిన నాలుగు ఎమ్మెల్సీ సీట్లను తెలుగుదేశం పార్టీ నాయకులకు కేటాయించే అవకాశం ఉంది.

## రాష్ట్రంలో ఆమ్జెన్ రూ.1600 కోట్లు పెట్టుబడులు

- న్యూ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సైట్ ప్రారంభం
- బయో ఫార్మా రంగంలో భారీగా పెట్టుబడులు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
అమెరికాలోనే అతి పెద్ద బయో టెక్నాలజీ కంపెనీ ఆమ్జెన్ హైదరాబాద్ లో తమ న్యూ టెక్నాలజీ, ఇన్నోవేషన్ సైట్ ను సోమవారం ప్రారంభించింది. హైటెక్ సిటీ సమీపంలో ని ఆమ్జెన్ ఆఫీసు ప్రాంగణంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి శ్రీధర్ బాబు ఆమ్జెన్ ఇన్నోవేషన్ సైట్ ను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో ఆమ్జెన్ చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాబర్ట్ ఎ. బ్రాడ్‌వే, అమెరికా కాన్సుల్




జనరల్ జెన్నిఫర్ లార్సెన్, ఆమ్జెన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ గుల్లపల్లి, ఆమ్జెన్ ఇండియా ప్రతినిధి సోమ్ చటోపాధ్యాయ, తదితరులు పాల్గొన్నారు. 2025 నాటికి కంపెనీ విస్తరణలో భాగంగా %వి%200 మిలియన్లు (దాదాపు రూ.1600 కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణలో ఆమ్జెన్ మరిన్ని పెట్టుబడులకు ప్లాన్ చేస్తోంది. అమెరికాలో అతిపెద్ద కంపెనీ అయిన ఆమ్జెన్ బయో ఫార్మా రంగంలో యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి శ్రీకారం చుట్టింది. ఆమ్జెన్ తమ మెడిసిన్ శ్రేణిని మరింత అభివృద్ధి చేసేందుకు తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఏఐ, డేటా సైన్స్ తో డిజిటల్ సామర్థ్యాలను ఈ కొత్త సైట్ అందిస్తుందని పేర్కొన్నారు.

## మానసిక క్షోభలో రాష్ట్ర ఉద్యోగులు

మొదటిపేజీ తరువాయి..

మీరు అనుసరిస్తున్న నిర్లక్ష్యానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని, ప్రభుత్వాన్ని నమ్ముకుని నిజాయితీగా పనిచేసే ఉద్యోగుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో, వారికి మీరు ఏ సందేశం ఇవ్వదలచుకున్నారో ఒక్కసారి ఆలోచించండన్నారు. అంతేకాకుండా..'ఇంకా బాధాకరమైన విషయమేమిటంటే గత ఏడాది 2024లో 8 వేల మంది ఉద్యోగులు రిటైర్ అయ్యారు. ఈ ఏడాది మరో 10వేల మంది రిటైర్ కాబోతున్నరు. వారికి పదవీవిరమణకు సంబంధించిన ప్రయోజనాలను రూ.11 వేల కోట్ల రూపాయలు చెల్లించాలి. నేటి వరకు ఒక్కరికి కూడా చిల్లిగవ్వ కూడా ఇవ్వకపోవడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. జీతం పైసల నుండి సొంతంగా జీపీఎఫ్‌లో దాచుకున్న సొమ్మును కూడా చెల్లించక పోవడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు నిత్యం మంత్రుల పేషీల చుట్టూ, అధికారుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. దశాబ్దాల తరబడి ప్రభుత్వానికి సేవలందించిన ఉద్యోగులకు మీరిచ్చే ప్రతిఫలం ఇదేనా? ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలులో మీరు వ్యవహరిస్తున్న నిర్లక్ష్యపూరిత విధానంతో తీరుతో లక్షలాది విద్యార్థులు, వందలాది మంది కళాశాలల యాజమాన్యాలు మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. రాష్ట్రంలో ఇంటర్ నుంచి డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, నర్సింగ్ వంటి కోర్సులను చదువుతున్న దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారు. కానీ గత బీఆర్ఎస్ పాలకులు గానీ, ప్రస్తుతమున్న మీ ప్రభుత్వం కానీ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయకపోవడంవల్ల దాదాపు రూ.7,500 కోట్లకుపైగా బకాయిలు పేరుకుపోయాయి. బిల్లుల చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యం కారణంగా కాలేజీల నిర్వహణ భారమై రాష్ట్రవ్యాప్తంగా వందలాది కాలేజీలు మూసివేతకు సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటికే పదుల సంఖ్యలో కాలేజీలు మూతపడ్డాయి. 90? కాలేజీ యాజమాన్యాలు సిబ్బందికి జీతాలు సకాలంలో ఇవ్వలేని కారణంగా కాలేజీల సిబ్బంది ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. అప్పులు పెరగడంతో ఆయా కాలేజీల నిర్వహణ కూడా భారంగా మారింది. సరైన వేతనాలు చెల్లించలేకపోవడంతో..విద్యా ప్రమాణాలు కూడా దెబ్బతింటున్నాయి. ఇది రాష్ట్ర విద్యావ్యవస్థకే పెనుసవాల్‌గా మారే పరిస్థితులను సృష్టిస్తోంది. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సంవత్సరాల తరబడి చెల్లించకపోవడంతో తమ కాలేజీలు నడవాలంటే ఫీజు రీయింబర్స్‌మెంట్ భారాన్ని విద్యార్థులే మోయాలని, లేనిపక్షంలో సర్టిఫికెట్లు ఇవ్వబోమని యాజమాన్యాలు తెగేసి చెబుతుండటంవల్ల సామాన్య, బడుగు బలహీనవర్గాల విద్యార్థులు అనేక మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారు. కొన్ని విద్యాసంస్థలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ బిల్లుల్లో సుమారు రూ.380 కోట్ల మేరకు చెల్లిస్తామని గత ఏడాది నవంబరులో టోకెన్లను జారీ చేసినా.. ఇంతవరకు ఎటువంటి చెల్లింపులు జరపకుండా కాలేజీ యాజమాన్యాలను పాలకపార్టీ నాయకులు చుట్టూ తిప్పుకుంటున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను క్లియర్ చేస్తామని మీరు హామీ ఇచ్చి నెలలు గడుస్తున్నా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు మీరు మంచిర్యాల, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసింది. మీ సభలకు పెద్దమొత్తంలో తరలిరావాలని, కళాశాలలు మూసేసి.. సిబ్బందిని తీసుకురావాలని, లేకుంటే ఇబ్బంది పడతారని ఆయా జిల్లాల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కాలేజీ యాజమాన్యాలను బెదిరిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. మీ ప్రభుత్వ అసమర్థత కారణంగా ఇప్పటికే తీవ్రమైన మానసిక క్షోభను అనుభవిస్తున్న కాలేజీ యాజమాన్యాలు.. ఇప్పుడు మీ కార్యక్రమం కోసం బెదిరింపులు ఎదుర్కొంటుండటం దురదృష్టకరం అన్నారు. ఇది కాకుండా.. ఏప్రిల్, మే నెలల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లిస్తామని మీరు కాలేజీ యాజమాన్యాలను మళ్లీ మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ పార్టీ గట్టెక్కడానికే.. మీరు ఇలాంటి చర్యలకు పూనుకోవడం ముఖ్యమంత్రి పదవికి ఏ మాత్రం శోభను ఇవ్వదని గుర్తుంచుకోవాలి. మీ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా యుద్ధ ప్రాతిపదికన తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను పూర్తిగా విడుదల చేయాలి. అదే విధంగా.. ఉద్యోగ, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు చెల్లించాల్సిన పెండింగ్ డీఏలు, జీపీఎఫ్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, ఖఖీఅ బకాయిలను కూడా వెంటనే విడుదల చేయాలి. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ మొత్తాన్ని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాను.' అని కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు. నిరుద్యోగ భృతి ఆశ చూపి 14 నెలలుగా ఒక్కొక్కరికి రూ.56 వేలు బకాయిపడి యువతను దగా చేశారు. ఏమాత్రం నిజాయతీ ఉన్నా యుద్ధ ప్రాతిపదికన ఆ బకాయిలు విడుదల చేయాలి. నేడే రూ.7,500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్మును కాలేజీ యాజమాన్యాల ఖాతాల్లో జమ చేయాలి. ఇవన్నీ విడుదల చేసిన తర్వాతే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడగాలని కిషన్‌రెడ్డి హెచ్చరించారు.

## 8 మంది కోసం దిగిన సైన్యం!

మొదటిపేజీ తరువాయి..

ఒక్కసారిగా మూడు మీటర్ల మేర పైకప్పు కూలిపోవడంతో విషాదం నెలకొంది. ఆ సమయంలో దాదాపు 50 మంది ఉండగా.. బోరింగ్ మెషీన్ అవతల వైపున ఉన్న అధికారులు, కార్మికులు మొత్తం 42 మంది రెండు, మూడు కిలోమీటర్లు వరకు పరిగెత్తి.. అక్కడి నుంచి లోకో ట్రైన్ ద్వారా ప్రయాణించి సొరంగం ఎంట్రీ పాయింట్ కు చేరుకుని ప్రాణాలు కాపాడుకున్నారు. టన్నెల్ బోరింగ్ మెషిన్ లోపలి వైపున ఉన్న ప్రాజెక్టు ఇంజినీర్లు, కార్మికులు కలిసి మొత్తం 8 మంది టన్నెల్ లోపల చిక్కుకుపోయారు. వారిని బయటకు తెచ్చేందుకు మొత్తం 9 టీమ్స్ రంగంలోకి దిగాయి. అటు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ తో పాటు నేవీ, ఆర్మీ ఇతర సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు. టన్నెల్ లోపల బురద, నీరు పేరుకుపోయిన పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ర్యాట్ హోల్స్ మైనర్స్‌ను రంగంలోకి దింపనుంది. వాస్తవానికి ర్యాట్ హోల్ మైనింగ్ అనేది ప్రమాదకరమైన విధానం కాగా, ఏం చేయలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఆ విధానానికి మొగ్గు చూపింది. బొగ్గు గనుల నుండి బొగ్గును వెలికి తీయడంలో ర్యాట్ హోల్ మైనింగ్ టెక్నిక్ వినియోగిస్తారని తెలిసిందే. ర్యాట్ హోల్ టెక్నిక్ ద్వారా బొగ్గు గనుల్లో సన్నని, సమాంతర మార్గం ఏర్పాటు చేసి.. బొగ్గు వరకు చేరుకుని దాన్ని బయటకు తీసేందుకు గుంతలను తవ్వుతారు. ఈ విధానంలో సమస్య ఏంటంటే.. ఆ గుంతలు 4 అడుగుల వెడల్పు ఉండటంతో, ఒకసారి ఒక వ్యక్తి మాత్రమే అందులో నుంచి వెళ్లడానికి సాధ్యపడుతుంది. కార్మికులు గనులలోకి ప్రత్యేక పనిముట్లతో, నిచ్చెనల సాయంతో, మరింత సురక్షితంగా లోపలికి ప్రవేశించి జాగ్రత్తగా పనులు చేపడుతుంటారు. శ్రీశైలం కొండను తవ్వుతున్న బోరింగ్ మెషీన్ అటూఇటూగా ఇలాగే ఉంటుంది. భూగర్భాన్ని తొలిచేస్తూ, టన్నెల్‌ను నిర్మించడంలో బాహుబలి వంటి ఈ బోరింగ్ మెషీనే కీలకం. శ్రీశైలం దగ్గర దోమలపెంటలో ఉన్న టన్నెల్ నిర్మాణానికి వాడుతున్న అర్ధచంద్రాకారంలో ఉన్న సిమెంట్ దిమ్మెలు ఇవే. వీటిని ఉపయోగించి సొరంగాన్ని వృత్తాకారంగా ఇలా పకడ్బందీగా నిర్మిస్తున్నారు. 10 మీటర్ల వ్యాసంతో ఉన్న టన్నెల్ నిర్మించాలంటే, ఈ కొండల్లోని శిలలను తవ్వాలి. ఇది మనుషులు చేసే పనికాదు. భారీ యంత్రాలను ఉపయోగించి తవ్వాలి. అయితే ఇవి మార్కెట్లలో లభించేవి కావు. తవ్వాల్సిన టన్నెల్ కోసం, అక్కడి భూమి, శిలలు వంటి భౌగోళిక స్వరూపానికి తగ్గట్లుగా టన్నెల్ బోరింగ్ మెషీన్‌ను ప్రత్యేకంగా తయారు చేయాల్సి ఉంటుంది. బోరింగ్ మెషీన్ ఇలా భారీ పైప్‌లా ఉంటుంది. ఇది కొండను తొలుస్తుంది. అతి భారీ నిర్మాణంతో ప్రత్యేకంగా రూపొందించిన ఈ బోరింగ్ మెషీన్ ముందున్న బ్లేడ్స్- బండరాళ్లు, మట్టిన తొలుచుకుంటూ ముందుకు వెళుతుంది. ప్రస్తుతం ఇన్‌లెట్ పాయింట్ నుంచి 14 కిలోమీటర్ల వరకు ఇలాంటి

## సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లుగా పయనం

మొదటిపేజీ తరువాయి..

దృష్టి సారించమని గవర్నర్ అన్నారు. 2029 నాటికి ప్రతి పేద కుటుంబానికి ఇల్లు సమకూరేలా చూస్తామన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి ప్రోత్సాహిస్తున్నాం. పీఎం సూర్య ఘర్ యోజన కింద.. సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. మరోవైపు ఏపీ అసెంబ్లీ సమావేశాలు హాట్‌హాట్‌గానే ప్రారంభ మయ్యాయి. గవర్నర్ ప్రసంగంపై నిరసనలకు దిగారు వైసీపీ సభ్యులు. తమకు అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ వైసీపీ డిమాండ్ చేసింది. వైసీపీ అధినేత జగన్ సహా అందరూ గవర్నర్ ప్రసంగానికి నిరసన తెలిపారు. కొద్దిసేపు నినాదాలు చేసిన అనంతరం సభ్యులంతా వాకౌట్ చేశారు. ఎన్నికల్లో ప్రజలు మా ప్రభుత్వానికి తిరుగులేని మెజారిటీ ఇచ్చారు. ప్రజల కోరిక మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. గత ఐదేళ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులకు గురైంది. గత ప్రభుత్వ పాలనతో రాష్ట్రం ఎంతో నష్టపోయింది. సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నాం. అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. మెగా డీఎస్సీ దస్త్రంపై సంతకం చేశాం. అన్న క్యాంటీన్‌లు తెచ్చి పేదవాళ్ల ఆకలి తీరుస్తున్నాం. కూటమి వచ్చాక రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం. మా ప్రభుత్వం వచ్చాక తలసరి ఆదాయం పెరిగింది. అవకాశాలిస్తే ప్రతి ఒక్కరూ మెరుగైన సేవలు అందిస్తారని నమ్ముతున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీనే ఇంటికి వెళ్లి పింఛన్లు అందిస్తున్నాం. పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నాం. విద్య, వైద్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాం. 2047 నాటికి స్వర్ణాంధ్ర కలను సాకారం చేస్తాం. బీసీ వర్గాలు సమాజానికి వెన్నెముక. వారికోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. స్థానిక సంస్థలు, నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టాం. అర్హులైన అందరికీ సొంతిల్లు ఉండాలనేదే మా ఆకాంక్ష అని తెలిపారు. గవర్నర్ ప్రసంగిస్తూ కందుకూరి వ్యాఖ్యలను ప్రస్తావించారు.

## ఖమ్మం జిల్లాలో రూ.250 కోట్ల రుణమాఫీ పెండింగ్

- ఆఫీసుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్న రైతులు
- జిల్లాలో రుణమాఫీ కాక ఆవేదన చెందుతున్న కర్షకులు

**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :**
రాష్ట్రంలో ముగ్గురు మంత్రులు ప్రాధాన్యం వహిస్తున్న ఖమ్మం జిల్లాలో రుణమాఫీ కాక రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు రుణమాఫీ ఎప్పుడు జరుగుతుందా? అని ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉన్నారు. ఐనప్పటికీ ఖమ్మం జిల్లా రైతులు రుణమాఫీ కోసం పడిగాపులు కాయాల్సి వస్తోంది. ఖమ్మం జిల్లాలో రైతులకు సుమారు రూ.250 కోట్ల రుణమాఫీ జరగాల్సి ఉన్నట్లు సమాచారం. రూ.2 లక్షలు మాత్రమే రుణమాఫీ చేస్తాం అని చెప్పడంతో, 2 లక్షలకు పైన ఉన్న మొత్తం కట్టేసి రుణమాఫీ కోసం రైతులు ఎదురు చూస్తున్నారు కాగా, పంట దిగుబడి లేక రుణానికి అసలు వడ్డీ కట్టలేక ఇబ్బంది పడుతున్నామని తమను ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

## చిత్తశుద్ధితో ఎస్సీ వర్గీకరణ

మొదటిపేజీ తరువాయి..

పదోన్నతులు,బదిలీలను నిర్లక్ష్యం చేసిందని, దీని వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధ్యాయుల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని, పదోన్నతులు, బదిలీలను అమలు చేసినట్లు వివరించారు. రాహుల్ గాంధీ ఆశయాల మేరకు తెలంగాణ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఎవరూ చేయలేని సాహసం చేసి, కులగణనను చేపట్టిందని ప్రకటించారు. వందేళ్లుగా జరగని కులగణనను సమర్థవంతంగా నిర్వహించి, సామాజిక న్యాయం కోసం తమ ప్రభుత్వం పాటుపడుతోందని స్పష్టం చేశారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కులగణనను మరింత విస్తృతంగా అమలు చేస్తామని అన్నారు. కేసీఆర్‌పై తన విమర్శలను మరింత తీవ్రతరం చేసిన రేవంత్ రెడ్డి, ప్రజలు ఆయనను తిరస్కరించినప్పటికీ ఆయనలో మార్పు రాలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఓడిపోయినా, ప్రజల తీర్పును గౌరవించకుండా కేసీఆర్ కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ ప్రజా సేవను విడిచిపెట్టి ఫామ్ హౌస్ రాజకీయాల్లో మునిగిపోయారని, తెలంగాణ ప్రజలకు అతనిలో ఇక నమ్మకం లేదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంతో పేగు బంధం తెంచుకొని పార్టీ పేరు కూడా మార్చుకోవడం రాజకీయ దివాళా తీయడమేనని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం ఏడాది కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని, ప్రజలు వాటిని గమనించి మద్దతు ఇవ్వాలని రేవంత్ రెడ్డి కోరారు.

## నీరో చక్రవర్తిలా రేవంత్ పాలన

మొదటిపేజీ తరువాయి..

ఎలా ముందుకు సాగుతుందని ప్రశ్నించారు. ఓట్ల వేటలో జిల్లాలకు జిల్లాలు చుట్టి వచ్చేందుకు ముఖ్యమంత్రికి సమయం ఉంది కానీ ఒక్కసారి క్షతగాత్రుల ఆర్తనాదాలతో మిన్నంటుతున్న ఎస్ఎల్ బీసీ టన్నెల్ కు వెళ్లే టైమ్ లేదా? అని కేటీఆర్ నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల ప్రాణాలకు ఇచ్చే విలువ ఇదేనా? అంటూ ధ్వజమెత్తారు. ప్రజాపాలన అంటే నోట్ల వేట? ఓట్ల వేట మాత్రమేనా? అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఓవైపు సహాయక చర్యలు కొలిక్కి రాకముందే, ఇరుక్కున వారు బతికుండే అవకాశం కనిపించడం లేదని సర్కారు చేతులెత్తేస్తున్న తీరు, మరోవైపు సహాయక చర్యలను పర్యవేక్షించి, బాధితుల కుటుంబాలకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత మరిచి ఎన్నికలే మా తొలి ఎజెండా అనే ముఖ్యమంత్రి,సర్కారు కు కనీస మానవత్వం కూడా లేదా? అన్నారు. రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టు, ఎనిమిది మందిని బలిపీఠం ఎక్కించి గ్రాడ్యుయేట్స్ కు గాలం వేసేందుకు సిద్ధమైన సీఎంను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. సరైన సమయంలో కాంగ్రెస్‌కు కర్రుగాల్చి వాత పెడ్తారని ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఎల్ బీసీ టన్నెల్ కుప్పకూలి ఎనిమిది మంది ఆచూకీ తెలియని ఈ విపత్కర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మునిగితేలడం దిగజారుడు రాజకీయమే! రాష్ట్ర ముఖ్యమంత్రికే జరిగిన ఘోర దుర్ఘటనపై సీరియస్ నెస్ లేకపోతే, ఇక అధికార యంత్రాంగానికి ఎక్కడ ఉంటది ?రెస్క్యూ ఆపరేషన్ సరైన పద్ధతిలో ఎలా కొనసాగుతుందని కేటీఆర్ ప్రశ్నించారు.

## ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై అనుమానాలెన్నో?

మొదటిపేజీ తరువాయి..

కూర్చున్నారు. ఇదేనా పద్ధతి. నీటిపారుదల శాఖ మంత్రి పోడు, ముఖ్యమంత్రి ఏమో ఇప్పటివరకు అక్కడికి పోలేదు. ఎన్నికల ప్రచారానికి తిరుగుతున్నారు. ప్రాధాన్యతఏంటని అడుగుతున్నా. ఇది చాలా బాధ కలిగిస్తోంది. మేము ప్రధాన ప్రతిపక్షంగా మా వాళ్లంతా అక్కడికి వెళ్దామని అనుకున్నాం. కానీ, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, మిలటరీ అక్కడ పని చేస్తున్నాయి. మేము అక్కడికి వెళ్లడం ద్వారా అక్కడ సాంకేతికంగా ఇబ్బంది కావొద్దని, సహాయక చర్యల్లో ఎక్కడా ఆటంకం కలగొద్దు అనే ఉద్దేశంతో ప్రధాన ప్రతిపక్షంగా మ్నేము కోఆపరేట్ చేసున్నాం. మరోవైపు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావులు అక్కడ కూర్చుని రాజకీయాలు మాట్లాడుతున్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి దారుణంగా మాట్లాడారు. గత పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం ఏమీ పని చేయలేదు, అందువల్లే మేము ముట్టుకోగానే ఇది కూలిపోయింది అని అంటున్నారు. ఇంతకన్నా బుద్ధి తక్కువ మాటలు ఇంకేమైనా ఉంటాయా? చదువుకున్న వ్యక్తివి, కెప్టెన్ వి ఏది పడితే అది మాట్లాడితే ఎలా? ఆచితూచి మాట్లాడాలి. నిజాలు మాట్లాడాలని మంత్రులపై ధ్వజమెత్తారు హరీశ్ రావు. అనుకోకుండా కాళేశ్వరంలో జరిగితే లక్ష కోట్లఅవినీతికి అయిందన్నారు. కాళేశ్వరం మొత్తం కూలిపోయింది, అవినీతిమయమైపోయిందని రాహుల్ గాంధీ నుంచి ఉత్తమ్, రేవంత్ దాకా మాట్లాడారు. మరిప్పుడు జరిగిందేంటి? కాంగ్రెస్ కో నీతి? మాకో నీతి ఉంటుందా? కాళేశ్వరం ప్రాజెక్ట్ అంటే మూడు బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 పంప్ హౌస్ లు, 21 సబ్ స్టేషన్లు, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్, 203 కిలోమీటర్ల టన్నెల్, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్స్, 530 మీటర్ల ఎత్తులిఫ్ట్ లు, 141 టీఎంసీల నిల్వ సామర్థ్యం ఇంత పెద్ద కాళేశ్వరంలో అన్నీ బాగున్నాయి. మూడు బ్యారేజీలలో ఒక బ్యారేజీలో 7 బ్లాకుల్లో ఒక బ్లాక్ లో ఒక పిల్లర్ కూలింది అంతే! దానికి మొత్తంకాళేశ్వరంకూలినట్లు రాజకీయం చేశారు. కాంగ్రెస్ వాళ్లు మా మీద అబద్ధాలు చెప్పి ఎన్నికల్లో లబ్ధి పొందే ప్రయత్నం చేశారు. కాళేశ్వరం కూలిపోతేనేమో? బీఆర్ఎస్ తప్పు, బీఆర్ఎస్ అవినీతి. ఎస్ ఎల్ బీసీ టన్నెల్ కూలిపోతేనేమో? మనుషులతప్పేమీ లేదు ప్రకృతి వైపరీత్యం, కామన్ గా జరుగుతుంటాయి అని ఉత్తమ్ అంటున్నారు అని నిప్పులు చెరిగారు హరీశ్ రావు.

## భారత్ మాటలే కాదు.. చేతల్లో చూపిస్తున్నాం

మొదటిపేజీ తరువాయి..

ఐక్యరాజ్యసమితికి చెందిన ఓ విభాగం కీర్తించింది. ఇతర దేశాలు మాటలతో ఆగిపోతుంటే.. భారత్ చెప్పింది చేసి చూపించిందని ఆ సంస్థ పేర్కొంది. ఈ వ్యాఖ్యలు పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. మంగళవారం కూడా ఈ సమ్మిట్ జరగనుంది. దీనికి 60 దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, ఆయా దేశాల దౌత్యవేత్తలు పాల్గొన్నారు. భారత వ్యాపారరంగ ప్రముఖులు కుమార్ మంగళంబిర్లా, గౌతమ్ అదానీ, నాదిర్ గోద్రెజ్ హాజరయ్యారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
మంగళవారం 25-2-2025





## మార్చి4న కొరుప్రోలు హరనాథ్ సమగ్ర కవిత్వ ఆవిష్కరణ

**ఎమ్మెల్సీ సురభి వాణీదేవి చేతుల మీదుగా కవిత్వాన్ని ఆవిష్కరణ**

**హైదరాబాద్ పాతనగర కవుల వేదిక సంయుక్త ఆధ్వర్యంలోనిర్వహణ**








బ్యూరో ఛీఫ్ నీలగిరివార్త

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణా సాహిత్య అకాడమీ, హైదరాబాద్ పాతనగర కవుల వేదిక సంయుక్త ఆధ్వర్యంలో మార్చి 4న ప్రముఖ కవి కొరుప్రోలు హరనాథ్ సమగ్ర కవిత్వం ఆవిష్కరణ, అంకితోత్సవం నిర్వహిస్తున్నారు. మార్చి4వతేదీ సాయంత్రం 5 గంటల కు రవీంద్రభారతి సమావేశమందిరంలో ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ సమగ్ర కవిత్వాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త రాజధాని బ్యాంక్ చైర్మన్ వేమిరెడ్డి నరసింహారెడ్డికి అంకితం ఇవ్వటం జరుగుతుంది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ సురభి వాణీదేవి సమగ్ర కవిత్వాన్ని ఆవిష్కరించనున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఈ మొదటి సమావేశ కార్యక్రమానికి అధ్యక్షులుగా డా.నాళేశ్వరం శంకరం వ్యవహరిస్తారని వీరి సమీక్షతోపాటు డా. కాంచనపల్లి కూడా సమీక్షిస్తారని విశిష్ట అతిథులుగా డా. బాలాచార్య నామోజు (కార్యదర్శి తెలంగాణ సాహిత్య అకాడమీ), గుడిపాటి (సంపాదకుడు పాలపిట్ట) డా. కొండపల్లి నీహారిణి (సంపాదకు రాలు, తరుణి, మయూఖ అంతర్జాల పత్రికలు) హాజరు అవుతారని నిర్వాహకులు తెలియజేశారు.

## ఎస్ ఎల్ బి సి ఘటన పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన ధ్వజమెత్తిన కేటీఆర్

కూకట్ పల్లి ఫిబ్రవరి 24 నీలగిరి వార్త



ఎస్ ఎల్ బిసి టన్నెల్ కుప్పకూలి ఎనిమిది మంది ఆచూకీ తెలియని ఈ విపత్కర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మునిగితేలడం దిగజారుడు రాజకీయమే.. రాష్ట్ర ముఖ్యమంత్రికే జరిగిన ఘోర దుర్ఘటనపై సీరియస్ నెస్ లేకపోతే, ఇక అధికార యంత్రాంగానికి ఎక్కడ ఉంటది అని కేటీర్ ధ్వజమెత్తారు.రెస్క్యూ ఆపరేషన్ ఎలా ముందుకు సాగుతది అని ఆయన అన్నారు.ఓట్ల వేటలో జిల్లాలకు జిల్లాలు చుట్టి వచ్చేందుకు ముఖ్యమంత్రికి సమయం ఉంది కానీ.. ఒక్కసారి క్షతగాత్రుల ఆర్థనాదాలతో మిన్నంటుతున్న ఎస్ఎల్బీసీ టన్నెల్ కు వెళ్లే టైమ్ లేదా అని ముఖ్య మంత్రి నీ ప్రశ్నించారు.ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల ప్రాణాలకు ఇచ్చే విలువ ఇదేనా ప్రజాపాలన అంటే నోట్ల వేట.. ఓట్ల వేట మాత్రమేనా అని ఆయన అన్నారు. ఓవైపు సహాయక చర్యలు కొలిక్కి రాకముందే, ఇరుక్కున వారు బతికుండే అవకాశం కనిపించడం లేదని సర్కారు చేతులెత్తేస్తున్న తీరు, మరోవైపు సహాయక చర్యలను పర్యవేక్షించి, బాధితుల కుటుంబాలకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత మరిచి ఎన్నికలే మా తొలి ఎజెండా అనే ముఖ్యమంత్రి !!! సర్కారుకు కనీస మానవత్వం కూడా లేదా అని ఆయన ప్రశ్నించారు.రోమ్ తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించినట్టు, ఎనిమిది మందిని బలిపీఠం ఎక్కించి గ్రాడ్యుయేట్స్ కు గాలం వేసేందుకు సిద్ధమైన సీఎంను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. సరైన సమయంలో కాంగ్రెస్ కు కర్రుగాల్చి వాత పెడ్తారు. అని కేటీఆర్ అన్నారు.

## అక్కాచెల్లెళ్ల పై సామూహిక అత్యాచారం

**నిజామాబాద్‌లో దారుణం**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలోని ఓ గ్రామానికి చెందిన అక్కాచెల్లెళ్లపై జరిగిన ఘోర సంఘటన కలకలం రేపుతోంది. దుబ్బాక గ్రామస్థుల సమాచారం ప్రకారం, ఈ ఘటన శనివారం రాత్రి జరిగింది. ఓ వేడుకకు హాజరైన అక్కాచెల్లెళ్లు ఇంటికి తిరిగి వస్తుండగా, ధన్‌బాద్ తండాకు చెందిన నలుగురు యువకులు కారు లిఫ్ట్ ఇస్తామని నమ్మించి, వారిని కారులో తీసుకెళ్లారు. అయితే, మధ్యలో దుబ్బాక శివారులోని అటవీ ప్రాంతానికి దారి మళ్లించి, అక్కడే వారిపై సామూహిక అత్యాచారం చేశారు.ఈ దారుణ ఘటన అనంతరం బాధితుల్లో ఒకరు తేరుకుని అటవీ ప్రాంతం నుంచి బయటకు వచ్చి రహదారిపైకి చేరుకున్నారు. అక్కడి గ్రామస్థులు ఆమెను గమనించి, వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దుబ్బాక గ్రామస్థులు అటవీ ప్రాంతంలో వెతకగా, మరో యువతి నగ్నస్థితిలో కనిపించింది. స్థానికులు వెంటనే ఆమెకు దుస్తులు అందించి, భద్రత కల్పించారు. పోలీసుల చర్యలు సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాధితులను వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. నిందితుల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.ప్రజల్లో ఆగ్రహావేశాలు ఈ దారుణ ఘటన స్థానికంగా తీవ్ర ఆగ్రహావేశాలకు దారి తీసింది. గ్రామస్థులు నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసుల దర్యాప్తుతో పాటు, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పోలీసుల ప్రాథమిక దర్యాప్తు ఆధారంగా నిందితులను త్వరలో అదుపులోకి తీసుకుని, కఠినంగా శిక్షించే దిశగా చర్యలు చేపట్టనున్నారు.



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిజామాబాద్ మెదక్ ఆదిలాబాద్ కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరిగే ఎన్నికల్లో కామారెడ్డి నియోజకవర్గానికి అబ్జర్వర్ గా విచ్చేసిన ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎం.ఏ. ఫహీం కి జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు మరియు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ఇలియాస్ మరియు కాంగ్రెస్ నాయకులు సన్మానించడం జరిగింది. అనంతరం ఎన్నికల్లో జరుగుతున్న ప్రచారంపై చర్చించడం జరిగింది.

## పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు, మహాశివరాత్రి జాతర నిర్వహణ

**ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం అధికారులు సిబ్బంది ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ 25,26,27 తేదీల్లో జరుగు మహాశివరాత్రి జాతరకు సంబంధించి ఈరోజు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డిఎస్పీలు సిఐ ఆర్ఐ ఎస్ఐలతో భద్రతా పరంగా చేయవలసిన ఏర్పాట్ల గురించి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఈ నెల 27 తేదీన జరుగు ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ ముందు ఎలక్షన్ రోజు ఎలక్షన్ తర్వాత తీసుకోవలసిన చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండలని ఎన్నికల సమయంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని పోలింగ్ ప్రక్రియ సజావుగా నిష్పక్షపాతంగా సాగేందుకు వారు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అదికారులను ఎస్పి ఆదేశించారు జిల్లా వ్యాప్తంగా ఉ



పాధ్యాయ పట్టభద్రుల పోలింగ్ కి సంబందించి 41 పోలింగ్ కేంద్రలో 23,347 మంది ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించు కుంటారని పోలింగ్ ప్రక్రియ మొదలైనప్పటి నుండి పూర్తి అయేంత వరకు పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్స్ లను పటిష్టమైన ఎస్కార్ట్ తో స్ట్రాంగ్ రూమ్ లకు తరలించవలసి ఉంటుందన్నారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

**మహాశివరాత్రి జాతర సందర్భంగా పటిష్ట భద్రత..**

ఈ నెల 25,26,27 తేదీల్లో జరుగు మహాశివరాత్రి జాతర



సందర్భంగా పోలీస్ శాఖ తరుపున సుమారు 1500 పోలీస్ అధికారులు సిబ్బంది తో పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు వివిధ ప్రాంతాల్లో బందోబస్తు లో ఉంటే అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ వివిధ శాఖల సమన్వయంతో సుదూర ప్రాంతాల నుండి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో రాజన్న దర్శన అయ్యేలా చూడాలన్నారు. పట్టణంలో ప్రధాన కూడళ్ల వద్ద, పార్కింగ్ ప్రదేశాల్లో విధుల్లో ఉండే అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ట్రాఫిక్ నియంత్రణ చేయాలని ఆదేశించారు ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి సిఐ లు ఆర్ఐలు ఎస్ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకునేలా వెసులుబాటు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ఈ నెల 27న నిజామాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్ పూర్వ జిల్లాలతో కూడిన కరీంనగర్ నియోజకవర్గ పట్టభద్రుల, ఉపాధ్యాయుల శాసన మండలి ఎన్నికల పోలింగ్ జరగనున్న సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ప్రైవేట్ సంస్థలలో పని చేస్తున్న వారికి సంబంధిత యాజమాన్యాలు వెసులుబాటు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27న (గురువారం) ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలోని వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు, ఇతర అన్ని సంస్థల యాజమా



న్యాలు, నిర్వాహకులు తమ సంస్థలలో పని చేసే పట్టభద్రుల నియోజకవర్గాలలో ఓటర్లుగా నమోదైన ఉద్యోగులు, కార్మికులకు ఓటు హక్కు వినియోగించుకునేలా సౌకర్యాలను కల్పించాలని అన్నారు. పోలింగ్ రోజున ఓటు హక్కు కలిగి ఉన్న వారు నిర్ణీత సమయంలోపు ఓటు వేసేందుకు వీలుగా వారికి విధులకు ఆలస్యంగా హాజరు కావడానికి అనుమతించడం, షిఫ్టుల సర్దుబాటు, తక్కువ పని గంటలు కేటాయించడం వంటి వెసులుబాటు కల్పించాలని కలెక్టర్ ఆయా యాజమాన్యాలకు సూచించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తూ పట్ట భద్రులు, ఉపాధ్యాయుల కరీంనగర్ నియోజక వర్గానికి చెందిన ఉద్యోగులు ఓటుహక్కు కలిగియున్న వారు వారి ఓటును వినియోగించుకొనుటకు ప్రత్యేక సాధారణ సెలవు ప్రకటించడం జరిగిందని, ఆయా కార్యాలయాల అధికారులు అట్టి సెలవును మంజూరు చేయవలసిందనీ తెలిపారు.

## ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు స్వామి వారిని దర్శించుకునేలా చూడాలి

**మహాశివరాత్రి జాతరకు 1500 మంది సిబ్బందితో పటిష్ట భద్రత**

**అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి జాతర విజయవంతం చేయాలి.**

**పార్కింగ్ ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో ఈ నెల 25,26,27 తేదీల్లో మహాశివ రాత్రి జాతరకు వివిధ జిల్లాల నుంచి బందోబస్తుకు వచ్చిన పోలీసు అధికారులకు, సిబ్బందికి వేములవాడ పట్టణంలోని బింగి మహేష్ ఫంక్షన్ హాల్‌లో విధుల నిర్వహణపై దిశ నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు స్వామి వారిని దర్శించుకునేలా,ఎలాంటి అవచినీయ సంఘటనలు జరగకుండా 1500 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయడం జరిగింది. బందోబస్తుని 7 సెక్టార్స్‌గా విభజించి మూడు షిఫ్టుల పద్దతిన విధులు కేటాయించడం జరిగింది ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి సుదూర ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనానికివచ్చే



భక్తులకు పోలీస్ సిబ్బంది ఓపికతో సలహాలు సూచనలు ఇస్తూ జాతరకు వచ్చే భక్తుల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలని ఎక్కడ కూడా అసౌకర్యం కలగకుండా అందరూ సమన్వయంతో విధులు నిర్వహిస్తూ జాతర విజయవంతం చేయాలన్నారు దేవస్థానం వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి భక్తులు క్యూ లైన్ పాటించేలా చూడాలని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా 24 గంటలు పోలీస్ నిఘా ఉంచాలని,ఏదైనా ఇబ్బందులు తలెత్తితే కంట్రోల్ రూంకు తెలియజేయాలన్నారు.ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు వచ్చిన ఎదుర్కొనేలా స్పెషల్ పోలీస్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని,ప్రతి ఒక్క భక్తుడు ప్రశాంతమైన వాతావరణంలో శ్రీరాజరాజేశ్వరస్వామిని దర్శించుకుని క్షేమంగా తిరిగి వెళ్లేవిధంగా ప్రతి పోలీస్ బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు. ప్రధాన అలయాలతో పాటు అనుబంధ ఆలయాలు అయిన భీమేశ్వర నగరేశ్వర కేదారేశ్వర బద్దీపోచమ్మ నాంపెల్లి అగ్రహారం దేవాలయాల వద్ద బందోబస్తు ఉంటుందన్నారు. భక్తజన సందోహం ఉన్నచోట దొంగతనాలు చైన్ స్నాచింగ్ ఇతరనేరాలు జరుగకుండా అరికట్టేందుకు క్రైమ్ పార్టీలు



నిరంతరం నిఘా ఉంచాలన్నారు.జాతరలో మహిళా రక్షణార్థం షీ టీం బృందాలు కూడా సివిల్ డ్రెస్ లలో విధుల్లో ఉంటారని పేర్కొన్నారు.ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనపడితే అధికారులకు తెలియజేయాలన్నారు.

**పార్కింగ్ ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు..**

ఈ సంవత్సరం భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున జాతరకు భారీ సంఖ్యలో వచ్చే వాహనాలను క్రమ పద్ధతిలో పార్కింగ్ చేసేలా చూడాలని ట్రాఫిక్ పార్కింగ్ ప్రదేశాల్లో విధుల్లో ఉన్న సిబ్బంది ట్రాఫిక్ జామ్ అవకుండా నియంత్రణ చేయాలన్నారు.జాతరకు వచ్చేవాహనాల ద్వారా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పట్టణంలో రూట్ మ్యాప్ లు అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రాత్రి వేళలో ప్రమాదాలు జరగకుండా స్టాపర్స్ కోన్స్ స్టిక్కర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఈ సమావేశంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి అదనపు ఎస్పీ చంద్రయ్య డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి సి.ఐ లు ఆర్.ఐ లు వివిధ జిల్లాల నుండి వచ్చిన పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**పి డి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి సురేష్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత .పీ డి.ఎస్.యు కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి జి.సురేష్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా విద్యా పూర్తిగా వ్యాపారమయమైంది. గల్లి గల్లికి మోడల్ స్కూల్స్,ఈ టెక్నో , ఫౌండేషన్ ,ఈ-టెక్నో, డిజీ, మెడిసిన్,ఐఐటి ఫౌండేషన్, సివిల్స్ లాంటి తోక పేర్లు తగిలించుకొని యదేచ్చగా లక్షల్లో ఫీజులు వసూళ్లకు పాల్పడుతుంటే సంబంధిత విద్యా శాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయి. ఒకే పాఠశాల పేరుతో సబ్ క్యాంపస్ లను కనీస వసతులు లేకుండానే పాఠశాలలను ప్రారంభిస్తున్నారు. ఉపాధ్యాయ అర్హత లు లేకుండానే టీచర్లుగా నియమించుకుంటున్నారు. రేకుల షెడ్ల నుండి మొదలుకొని, అప్ స్టేర్ బిల్డింగ్‌లలో తరగతి గదులను నిర్వహిస్తున్నారు. ఈ రెండు విద్యా నియమాలకు విరుద్ధమైనవి. విద్యార్థులకు ప్రమాదకరమైనవి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా త్రాగడానికి నీరు, వాష్ రూమ్స్, తరగతి గదులలో ఫ్యాన్లు, వెలుతురు లేకుండానే చీకటి గదుల్లో వేలాది మంది విద్యార్థులను విద్యా సంస్థల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు.




విద్యార్థులకు కల్పించాల్సిన సౌకర్యాల పట్ల నిర్లక్ష్యాన్ని వహిస్తూ నాసీ రకమైన విద్యని అందిస్తూ వేలల్లో , లక్షల్లో ఫీజులను విపరీతంగా దండుకుంటున్నారు. మరోపక్క విద్యా సంవత్సరం ముగించక ముందే పాఠశాలు, చట్ట విరుద్ధంగా కరపత్రాలు, బ్యానర్లు,యాడ్స్‌తో ప్రచారం చేస్తూ టీచర్స్ ని, కొంతమంది పిఆర్ఓలను ఏర్పాటు చేసుకొని అడ్మిషన్ క్యాంపియన్ చేయాలంటూ పంపిస్తున్నారు. దీనిని పి డి యస్ యూ విద్యార్థి సంఘంగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. తక్షణమే విద్యాశాఖ అధికారులు,పేరెంట్స్ ప్రమేయంతో ఫీజులు నిర్దేశించాలని, ప్రతి ప్రైవేట్,కార్పొరేట్ పాటశాలల్లో పేరెంట్స్ కమిటీ లు నియమించాలని, ముందస్తు అడ్మిషన్లకు పాల్పడుతున్న పాఠశాల చర్యలు తీసుకోవాలని పి డి యస్ యూ గా విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు రాందాస్ జిల్లా నాయకులు సతీష్, రాకేష్, బాబు పాల్గొన్నారు.

# పలువురు ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకు న్నారు

**జిల్లా డిఆర్ డిఓ.పి.డి.శ్రీనివాసరావు**





నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 24:
పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని, డి ఆర్ డి ఓ.పి.డి. శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మెదక్ కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో పలువురు ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ మాట్లాడుతూ జిల్లాలో 118 ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించాల్సి ఉండగా ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కలెక్టరేట్ ఆవరణలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో 65 మంది ఓటు హక్కు వినియోగించుకు న్నారని తెలిపారు.ఓటింగ్ పూర్తయ్యే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఓటింగ్ వివరాలను నోడల్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహాసిల్దార్ నవీన్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ముగింపు వేడుకలు విజయవంతం చేయాలి

## వంగపల్లి అంజయ్య స్వామి

నీలగిరి వార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా కాచారంలోని రేణుకా ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవం ముగింపు వేడుకలు విజయవంతం చేయాలని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు వంగపల్లి అంజయ్య స్వామి అన్నారు సోమవారం రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ అనుగ్రహంతో అందరూ బాగుండాలని రేణుక ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవం ముగింపు వేడుకలు 25 - 02 - 2025 మంగళ వారం అట్టహాసంగా నిర్వహించడం జరుగు తుందని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి కళ్యాణంలో భాగంగా పదహారు పండుగ నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్నప్రసాదం అందజేయడం జరుగుతుందని, ఆలయ వార్షికోత్సవ ముగింపు వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని కోరారు.

# వైభవంగా నగర సంకీర్తన

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న శివ స్వాములు పట్టణ ప్రజలు**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
మహాశివరాత్రి జాతరను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు మండల అర్ధమండల దీక్షల స్వీకరించి ఎంతో భక్తి శ్రద్ధలతో నియమ నిష్ఠలతో ఆ పరమశివుని పూజించే శివ స్వాములు ఈరోజు వేములవాడ పట్టణ పురవీధుల గుండా స్వామివారి విగ్రహాన్ని ఊరేగిస్తూ తమ భక్తి భావాన్ని చాటుకున్నారు శివదీక్ష స్వీకరిస్తే వారికి ఎటువంటి కష్టమైనా నష్టమైన ఆ స్వామివారి దరి చేరకుండా చేయడం దీనికి నిదర్శనంగా భావిస్తూ వేములవాడ పట్టణంలోని శివదీక్షా సేవాసమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక భీమేశ్వరాలయం నుండి మొదలుకొని రాజన్న ఆలయ మెయిన్ రోడ్డు గుండా నగర్ మీదుగా తిరిగి నటరాజు స్వామి విగ్రహం వరకు ఏర్పాటు చేసిన నగర సంకీర్తన ఎంతో వైభవంగా కనుల పండుగ నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న శివ స్వాములకు పట్టణ ప్రముఖులకు అలాగే భక్తులకు ఆ స్వామివారి కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ట్రస్ట్ కమిటీ వారు ఆ స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో శివ స్వాములు భక్తులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# అల్మాజీపూర్ గుమ్మాస్ (దర్గా) వద్ద ఉర్సులో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్



**మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ**

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని అల్మాజీపూర్ గ్రామంలోని పురాతన కట్టడం అయిన గుమ్మాస్ (దర్గా) వద్ద ప్రతీ సంవత్సరం ఉర్సు కార్యక్రమంలో హిందు మరియు ముస్లీం సోదరులు అందరు కలిసి ఘనంగా జరుపుకుంటారు. ఈ ఉర్సు కార్యక్రమంలో ఆహ్వానం మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణలి పాల్గొనడం జరిగింది.వీరితో పాటు మాజీ జడ్పీటీసీ సామేల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, ఎల్లరెడ్డి మండల మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ గఫర్, మాజీ ఎంపీటీసీ షేకావత్ అలి, అల్మాజీపూరు గ్రామ మాజీ సర్పంచ్ దత్తు తదితరులున్నారు...

# పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

**ఎమ్మెల్సీ పోలింగ్ విధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి**

**పీఓలు,ఏపీఓలు, ఓపీఓలు,తహసీల్దార్ లకు శిక్షణా కార్యక్రమం**

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**





నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 24:
శాసనమండలి ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించా లని, అందుకు సంబంధించిన పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం లోని ప్రధాన సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ,పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధానంపై ప్రిసైడింగ్ అధికారులు,సహాయ ప్రిసైడింగ్ అధికారులు,ఓపీఓలు, తహసీల్దార్ లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలోని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలను నిర్వహించనున్నట్లు తెలిపారు.
అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలను నిర్వహించాలన్నారు. ఓటింగ్ గోప్యతను ఖచ్చితంగా అమలయ్యేలా చూడాలని, ఎన్నికల రోజు ముందు (ఈ నెల 26న) ఉదయం 09 గంటలకు జిల్లాలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి సకాలంలో చేరుకొని, తమకు కేటాయించిన ఎన్నికల సామగ్రిని సరిచూసుకొని, ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ఎన్నికల సంఘం గుర్తించిన 14 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకదానిని ఓటరు ఓటు వేయడానికి తమ వెంట తప్పనిసరిగా తీసుకురావాల న్నారు. ఈ గుర్తింపు కార్డులలోని చివరి 4 అంకెలను సంబంధిత ఫార్మ్ లలో అధికారులు నమోదు చేయాలన్నారు.మొదటగా ఓటరు పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించగానే ఓటరు వివరాలను సరిపోల్చి,ఎడమ చేతి చూపుడు వేలుకు సిరాను పూయాలన్నారు.అందులు, ఆసక్తులు ఓటర్లకు సంబంధించి 18 సంవత్సరాలు నిండిన వారిని సహాయకులుగా ఓటు వేయడానికి అనుమతించా లన్నారు. వీరికి సాధారణానికి భిన్నంగా కుడి చేతి చూపుడు వేలుకి సిరాను రాయలన్నారు.వీరి నుంచి సంబంధిత ధృవీకరణను తీసుకోవాల న్నారు.ఎన్నికలు ప్రారంభం కాగానే ప్రతి రెండు గంటలకోసారి నమోదైన ఓటింగ్ వివరాలను పైఅధికారులకు అందజేయాల న్నారు.ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన వెంటనే సామగ్రిని జాగ్రత్తగా నిర్దేశిత ప్రదేశాలకు చేర్చాలన్నారు. అధికారులంద రూ సమన్వయంతో తమ ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించి, ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరిస్తూ పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని,పోలింగ్ ఏజెంట్లను ఫార్మ్ 10 ద్వారా పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలని, ఫార్మ్ 16,పేపర్ సీల్ అకౌంట్,పీఓ డైరీలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని, బ్యాలెట్ బాక్స్ సీలింగ్ అనేది అత్యంత ప్రాధాన్యమైందని, సీలింగ్ విధానాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పర్య వేక్షిస్తామని వెల్లడించారు.పీఓ ఇచ్చిన వాయిలెట్ పెన్ కాకుండా ఇతర రంగుల పెన్నులు వాడితే బ్యాలెట్ చెల్లుబాటు కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. అంతకు ముందు ఎన్నికలకు ముందు, పోలింగ్ సమయంలో,పోల్ తర్వాత నిర్వహించ వలసిన విధులపై అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు.పోలింగ్ ప్రక్రియకు వినియోగించే బ్యాలెట్ బాక్సులు,అన్ని రకాల ఫార్మ్ లతో పాటు నమూనా ఓటింగ్ ప్రక్రియను వివరించి,వారిచే సాధన చేయించి,అవగాహన కల్పించారు.అనంతరం అధికారుల సందేహాలను మాస్టర్ ట్రైనర్ తూప్రాన్ ఆర్డీవో జయ చంద్ర రెడ్డి నివృత్తి చేశారు.ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా సైన్సు అధికారి రాజిరెడ్డి,నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, తహసీల్దార్ లు, ఎన్నికల విభాగం సంబంధిత సిబ్బంది, పాల్గొన్నారు.

# అక్షరమే ప్రసన్న హరికృష్ణ ఆయుధం

- **ప్రజల సమక్షంలో ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన 8 హామీలను బాండ్ పేపర్ పై రాసి సంతకం చేసారు.**
- **ప్రసన్న హరికృష్ణ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి**




కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
అక్షరమే ఆయుధంగా అక్షర సేద్యం చేస్తున్న వ్యక్తిగా మీ ముందుకు వచ్చిన ప్రసన్న హరికృష్ణకు అండగా నిలిచి ఈ ఎన్నికల్లో ఆశీర్వదించాలని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పులి ప్రసన్న హరి కృష్ణ కోరారు. ఆదివారం రాత్రి కరీంనగర్‌లోని జ్యోతిరావు పూలే మైదనాంలో పట్టభద్రల సింహగర్జన పేరున సభ జరిగింది. ఈ సభలో ఆయన మాట్లాడుతూసమాజంపై పట్టభద్రుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తులకు ఈ ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలన్నారు. ప్రసన్న హరికృష్ణ మీ అందరి కుటుంబ సభ్యుడని, సమాజం పట్ల, పట్టభద్రుల సమ స్యలపై సంపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తి అని వెల్లడించారు. పట్టభద్రుల సమస్యలపై ఎవరికి అవగాహన ఉందో, ఎవరికి స్పష్టత ఉందో అన్న విషయాన్ని గుర్తించి వారికి ఓటు వేయం డని ఆయన కోరారు. మీరందరు గ్రాడ్యుయేట్స్ మీకు మీ సమస్యలు ఏమిటో తెలుసు ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు.
గత 19 సంవత్సరాల అసిస్టెంట్ ప్రోఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేసి పట్టభద్రులకు సరైన న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఈ ఎన్నికల బరిలో నిలిచి మీ ముందుకు వచ్చాను. నిరుద్యోగుల సమస్యల పై స్పష్టత,అవగాహన ఉన్న వ్యక్తిగా, పది లక్షల స్టూడెంట్స్‌తో అనుబంధం పెంచుకున్న వ్యక్తిగా, రాష్ట్రంలో నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ రావాడానికి కృషి చేసేన వ్యక్తిగా తనకు ఈ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికలల్లో తొలి సారిగా ముఖ్యమంత్రి ప్రచారానికి రావడాన్ని ఆయన ఏద్దేవ చేసారు. విద్యారంగాన్ని కార్పోరేటర్ వ్యక్తుల చేతుల్లో పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యాశాఖకు మంత్రి కూడ లేకపోవడాన్ని ఆయన విమర్శించారు. విద్యావ్యవస్థలు బాగుపడాలంటే ప్రతి వ్యక్తిలో అతపన ఉండాలి. ఆస్తులను కాపాడుకునేందుకు రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తులు పట్టభద్రుల సమస్యలను గాలికి వదిలేసి తమ ఆస్తులు కాపాడుకుంటు విద్యారంగాన్ని వ్యాపార రంగంగా, ఆదాయ వనరులుగా మార్చుకుంటారన్న విషయాన్ని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. పట్టభద్రులైన మీ అందరికి వాస్తవాలు తెలుసు, నిజాలను గ్రహించాలన్నారు. నిరుద్యోగుల, ఉద్యోగుల, పట్టభద్రుల సమస్యలను ప్రశ్నిస్తు, వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మాటా ఇస్తున్నట్లు ఆయన పెర్కోన్నారు. ప్రసన్న హరికృష్ణ ఇచ్చిన మాటా మరిచే వ్యక్తి కాదని, మీ బిడ్డ మాట తప్పే వ్యక్తి అంతకంటే కాదని. మీలో ఒక్కడిగా, మీ అన్నగా, తమ్ముడిగా, మీ వాడిగా ఆదరించి ఆశీర్వదించమని కోరారు. . మీ సమస్యల పరిష్కారంలో అవకాశం కల్పించమని విజ్ఞప్తి చేసారు. ఈ సింహగర్జన సాక్షిగా వేదిక పై ప్రసన్న హరికృష్ణ ఇచ్చిన 8 హామీలైన తన జీతంలో 50శాతం పేద విద్యార్థులకోసం, జాబ్ క్యాలెండర్, పోస్టుల పెంపు, నిరుద్యోగులకు ఉచిత కోచింగ్, నిరుద్యోగులకు ఉచిత జాబ్ మేళాలు, ఉద్యోగుల సమస్యల పరిష్కరం, ప్రైవేట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, గ్రంథాలయాల్లో ఉచిత మధ్యాహ్న భోజనం, విద్యవ్యవస్థ బలోపేతం అంశాలను బాండ్ పేపర్ పై రాసి ప్రజల సమక్షంలో సంతకం చేసారు. ఈ సింహ గర్జనలో బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్,బీసీ కమిషన్ మాజీ చైర్మెన్ వకుళాభరణం కృష్ణమోహన్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు జాజుల శ్రీనివాస్, రిటైర్డ్ ఐఎఎస్ చిరంజీవి, నాయకులు విక్రమ్, విఠల్ తదితరులు పాల్గోన్నారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సిపిఎం సంపూర్ణ మద్దతు

**అబద్దాల బీజేపిని ఓడించండి**

**అనుభవజ్ఞుడు,విద్యావేత్త ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి**




కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
సిపిఎం జిల్లా కార్యదర్శి కే. చంద్రశేఖర్ మరియు పార్టీ కమిటీ పిలుపు మేరకు స్థానిక పాత్రికేయుల భవన్ లో సిపిఎం ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్, ప్రస్తుత 4 జిల్లాల సంబంధించిన ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కే.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉమ్మడి నాలుగు జిల్లాలలో నలుగురు బిజెపి ఎంపీలు ఉండి కేంద్ర బడ్జెట్లో నిధులు తీసుకురావడంలో వైఫల్యం చెందారని, తెలంగాణ విభజన హామీలను ఏ ఒక్కటి బిజెపి నెరవేర్చలేదని, కరీంనగర్ జిల్లాకు బండి సంజయ్ కేంద్ర సహాయ మంత్రిగా ఉండి కూడా సైనిక్ పాఠశాల గాని, కొత్తగా నవోదయ పాఠశాలలు గాని తీసుకు రాలేదని, నిజామాబాదుకు పసుపు బోర్డు ప్రకటించినప్పటికీ కేంద్ర బడ్జెట్లో ఒక్కరూపాయి నిధులు కూడా కేటాయించలేదని, కాజీపేట రైల్వే కోచ్, గిరిజన యూనివర్సిటీ విభజన హామీలలో ఉన్నప్పటికీ ఏ ఒక్క అభివృద్ధి పని సాధించకుండా, బిజెపి కేవలం కులాల, మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తుందని విమర్శించారు. బీజేపీ కేంద్రంలో అధికారన్ని అడ్డుపెట్టుకొని రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తుందని అన్నారు. వ్యాపారవేత్త, అనుభవ రహితుడు అంజిరెడ్డికి టిక్కెట్ ఇచ్చి వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరింప చేసుకోవాలని చూస్తున్నారని, ప్రజలు గమనించి బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. సిపిఎం రాజకీయ విధానం మేరకు బిజెపిని ఓడించగలిగే శక్తి, విద్య, సామాజిక సేవ అనుభవం ఉన్న వ్యక్తి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి నే అని 13 జిల్లాల కార్యదర్శిల అభిప్రాయం , సూచన మేరకు కాంగ్రెస్ అభ్యర్థి అయిన వూట్కూరి నరేందర్ రెడ్డి కి సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నమని నరేందర్ రెడ్డి గెలుపుకు కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, మేధావులను, గ్రాడ్యుయేట్లను, కలిసి విస్తృత ప్రచారం చేసి నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం కామారెడ్డి జిల్లా నాయకులు వెంకట్ గౌడ్,కొత్తనరసింహులు, ముదా%శీ% అరుణ్ పాల్గొన్నారు.



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్ భూమారెడ్డి గార్డెన్స్ లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న ని సన్మానించిన కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్.

# అంబరాన్నంటిన 75 వసంతాల వజ్రోత్సవ వేడుకలు

**కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్**

**మాజీ జడ్పీ చైర్ పర్సన్ రవీంద్ర గౌడ్ భావోద్వేగ ప్రసంగం**





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ మండలం హనుమాజీపేట గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల వజ్రోత్సవ 75 వసంతాల వేడుక సంబరాలు అంబరాన్నంటాయి. పదోతరగతి చదివిన అనంతరం కొన్నేళ్లకు పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మే శనం జరుపుకోవడం షరా మామూలే. కానీ ఇక్కడ మాత్రం 75 వసంతాల పూర్వ విద్యార్థుల వజ్రోత్సవ వేడుకలు జరుపుకొని సుమారు రెండు వేలకు పైగా పూర్వ విద్యార్థులు ఆనందంలో మునిగి పోయారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, మాజీ రాజ్యసభ సభ్యుడు స్వర్గీయ సి. నారాయ ణరెడ్డి గ్రామంలో ఈ వేడుకలు నిర్వహించారు. నెల రోజులుగా 75 సంవత్సరాల వజ్రోత్సవ వేడుకల కోసం పూర్వ విద్యార్థులు కలవాలనే తపన తో కొంతమంది యువకులు పూర్వ విద్యార్థుల పట్టుదల శ్రమ కళ నేడు నిజమైంది. సి.నారాయణరెడ్డి ప్రభుత్వ పాఠశాల కోసం మూడెకరాల సొంత స్థలాన్నిచ్చిన ఈ ప్రభుత్వ పాఠశాలలోనే ఈ మూడు తరాల వేడు కలు ముచ్చటగా జరిగాయి. ముందుగా నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని గురువులకు సన్మానం చేశారు. పాఠశాలలో చదువుకున్న పదో తరగతి విద్యార్థుల బృందం పరిచయ కార్యక్రమం నిర్వ హించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. బడిని గుర్తుచేసుకుంటూ పోటాపోటీగా గ్రూప్ ఫోటోలు సెల్ఫీలు దిగారు. వజ్రోత్సవాల్లో చిన్నారుల ఆటపాట అందరిని అలరించింది.
వేములవాడ ఏఎస్పీ శేషా ద్రినిరెడ్డి హాజరై నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థి మాజీ జెడ్పీ చైర్ పర్సన్ తీగల రవీంద్ర గౌడ్, భావోద్వేక ప్రసంగం అందరిని ఆకర్షించింది. ఆలోచింపజేసింది కూడా. హనుమాజీపేటలో బాలికల జూనియర్ కళాశాల సినారె పేరు మీద మండల కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**ఈ పాఠశాల నుంచి పైస్థానాలకు..**

హన్మాజిపేట జెడ్పీ హెచ్ ఎస్ లో చదివి ఎంతోమంది వివిధ రంగాల్లో రాణించారు. అందులో ప్రధానంగా గ్రామానికి చెందిన స్వర్గీయ రచయిత డా.సి. నారాయణరెడ్డి శాతవాహన రిటైర్డ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సంకశాల మల్లేశం, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా సీనియర్ పాత్రికేయులు తాహేర్ పాషా మరిపెల్లి ప్రభాకర్ రాజకీయరంగంలో జడ్పీ చైర్మన్‌గా వెలుగొందిన తీగల రవీంద్ర గౌడ్ హైకోర్టు న్యాయవాదీ తీగల రాంప్రసాద్ తోపాటు ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో ఈ పాఠశాల విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాల్లో వెలుగొందుతున్నారు.

**వజ్రోత్సవాల విజయవంతానికి కృషి చేసిన ఆరు కమిటీలు**

75 వసంతాల వజ్రోత్సవ వేడుకల నిర్వహణ కోసం ఆరు కమిటీలను ఏర్పాటు చేశారు. కన్వీనర్ గా జంకే మల్లేశం తో పాటు కమిటీ ముఖ్యులుగా లాయక్ పాషా మర్రిపెల్లి ప్రభాకర్ కొలిపాక నరసయ్య రాకేష్ రెడ్డి శ్రీనివాస్ నర్సయ్య లతోపాటు మరికొంతమందిని ప్రకటించుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ రావు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో వజ్రోత్సవ వేడుకలు విజయవంతంగా ముగిసాయి వజ్రోత్సవ వేడుకల సక్సెస్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి నిర్వహణ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు. హాజరైన ప్రతి పూర్వ విద్యార్థులకు అతిథులకు మేమెంటోళ్లు అందజేసి సత్కరించారు.

**భోజన సౌకర్యం ఏర్పాటుచేసిన1982 -83 బ్యాచ్**

వజ్రోత్సవ వేడుకలకు హాజరైన సుమారు రెండు వేల మంది పూర్వ విద్యార్థులు అతిథులు హాజరైన ప్రముఖులకు భోజన ఏర్పాట్లను 1982- 83 ఎస్ఎస్సి బ్యాచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు . వజ్రోత్సవ వేడుకలకు విచ్చేసిన పూర్వ విద్యార్థులకు అతిథులకు భోజన ఏర్పాట్లు చేసిన 1982-83 బ్యాచ్ కు నిర్వాహకులు, పూర్వ విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాన్ని లాయక్ పాషా తాటిపల్లి శ్రీనివాస్ దుర్గం పరశురాం కొలిపాక శ్రీనివాస్ విజయవంతం చేయగా వారికి బ్యాచ్ సభ్యులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## లక్ష్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు




శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మియా పూర్ డివిజన్ పరిధి లోని ' ప్రాథమిక పాఠశాల స్టాలిన్ నగర్ .లో లక్ష్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్ర లేఖన సులేఖ పోటీలను ఆంగ్ల మరియు తెలుగు లో నిర్వహించారు. వీరు విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభ ను వెలికి తీసి విద్యార్థులను ప్రతిభావంతులు గా తీర్చి దిద్దడానికి కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ' లక్ష్య . ఫౌండేషన్ అధ్యక్షులు సునీల్,వి. నాగేంద్ర పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్. ఎల్లయ్య నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్తుల కు బహుమతులను అందించి అభినంధించారు.

## నూతనంగా ఏర్పాటుచేసిన " అన్ నోన్ స్కిన్ ఆండ్ డెంటల్ క్లినిక్ ను ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్






శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి లోని నల్లగండ్ల హుడా కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన " అన్ నోన్ స్కిన్ %డ% డెంటల్ క్లినిక్ " ను ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు బట్టి విక్రమార్కతో, వైరా ఎమ్మెల్యే రామ్ దాస్ నాయక్ తో, ఎంబిసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్‌తో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . ఈ సందర్భంగా నిర్వాహకులు ముఖ్య అతిధులను ఘనంగా ఆహ్వానించారు. కార్పొరేట ర్ మాట్లాడుతూ డెంటల్‌కు సంబంధించిన మెరుగైన వసతులతో క్లినిక్ ను తీర్చిదిద్దారని, క్లినిక్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. పేషెంట్ లకు మెరుగైన వైద్యం అందించి వారి మన్ననలు పొందాలని, ఇలాంటి డెంటల్ కేర్ మరిన్ని బ్రాంచ్‌లుగా ప్రారంభిం చాలని ప్రోత్సాహిం చారు. ఈ కార్యక్రమంలో రాంచందర్, జనార్దన్ రెడ్డి, డిసీసీ ప్రెసిడెంట్ దుర్గా ప్రసాద్, కర్ణాకర్ గౌడ్, విజయందర్ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, లక్ష్మా రెడ్డి, సురేష్ మరియు నిర్వాహకులు వారి బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## అల్కలాంబని తెలంగాణ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌తో కలిసిన శిరీష సత్తూర్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



తెలంగాణ రాష్ట్ర మహిళ న్యాయ సదస్సు కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ కు విచ్చేసిన ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి అల్కలంబ ని తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి హార్ధిక శుభాకాంక్షలు తెలియజేసిన శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ . ఈ సందర్భంగా రాష్ట్రంలో మహిళల అభ్యున్నతికై రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను శిరీష సత్తూర్ ఆమెకు వివరిం చారు. అంతే కాకుండా మహిళా సాధికారతకు చేయవలసిన పలు కార్యక్రమాలు గురించి కూడా ఈ సమావేశంలో చర్చించడం జరిగింది.

## సింగిల్ బెడ్ రూమ్ నిర్మాణ పనులు యుద్ధప్రతిపాదకన పూర్తి చేయాలి

### కాలనీలో మౌళిక వసతులు ఏర్పాటు చేయాలి

### రాష్ట్ర హౌజింగ్ ఎండి విపి గౌతమ్

నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్



రామస్వామి గుట్ట వద్ద సింగిల్ బెడ్ రూమ్ నిర్మాణ పనులు యుద్ధప్రతిపాదకన పూర్తి చేసి పేదవారి సొంత ఇంటి కల నిజం అయ్యేలా చూడాలని రాష్ట్ర హౌజింగ్ ఎండి విపి గౌతమ్ అన్నారు. సోమవారం హుజూర్ నగర్ హౌజింగ్ కాలనీని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర హౌజింగ్ ఎండి విపి గౌతమ్ సందర్శించారు. ఈ సందర్భంగా హౌజింగ్ ఎండి మాట్లాడుతూ 135 బ్లాక్ లలో 2160 సింగిల్ బెడ్ రూమ్ నిర్మాణ పనులు మొదలు పెట్టడం జరిగిందని ఇప్పటి వరకు 88 బ్లాక్ లలో 1408 ఇండ్లు పూర్తి చేయటం జరిగిందని తెలిపారు. తదుపరి హౌజింగ్ కాలనీ మొత్తం తిరుగుతూ, నిర్మాణ పనులు పరిశీలించి కాలనిలో రోడ్లు, త్రాగునీరు, డ్రైనేజి, విద్యుత్ లైన్స్, ట్యాంక్స్ (ఎస్ టి పి ) లాంటి మౌళిక వసతులు త్వరగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.మిగిలిన ఇండ్లు ఎక్కువ సిబ్బందిని,కూలీలను నియమించుకొని నిర్మాణాలను రెండు నెలలో పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసే విదంగా చూడాలని అధికారులను, కాంట్రాక్టర్ ని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ శ్రీనివాస్ లు, హౌజింగ్ ఎస్ ఈ వెంకటదాస్ రెడ్డి,పిడి ధర్మారెడ్డి, ఎఈ సాయిరాం రెడ్డి , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి,వర్క్ ఇన్స్ పెక్టర్ అబ్దుల్లా, కాంట్రాక్టర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాధ దేవాలయం నిర్మించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా

మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి.



మల్కాజ్గిరి పట్టణ ప్రాంతంలో నేరేడ్మెట్ మెయిన్ రోడ్ లో ఉన్న చరిత్రాతమైన శ్రీ అన్నపూర్ణ శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయంలో మహాశివరాత్రి మహోత్సవ పర్వదిన ఉత్సవాలను మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుంది తేదీ 25-02-2025 నుండి 27-02-2025 వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని సమస్త ప్రజలకు తెలియజేస్తున్నాం ఇప్పటికే దేవాలయ ఆవరణంలో రంగు రంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించడం జరిగింది ఈ యొక్క దేవాలయానికి పరిసర ప్రాంతాల ప్రజలు దాదాపు లక్ష మంది భక్తులు హాజరై శ్రీ కాశీ విశ్వనాథుని దర్శనం చేసుకోవడం జరుగుతుంది అదేవిధంగా ఇక్కడికి వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఇప్పటికే ఆలయ కమిటీ అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో పగడ్బందీగా ఏర్పాటు చేయడం జరిగింది అదే విధంగా తేదీ25-2-2025 ఉదయం నాలుగు 30 నిమిషాలకు గణపతి పూజ అఖండ దీపారాధన పుణ్య హావాచనం ప్రారంభమై గణపతి హెూమం నవగ్రహ హెూమం రుద్ర హెూమం సహస్ర పట్టాభిషేకం జరగనున్నది అదేవిధంగా తేదీ26-2-2025 రోజున మహాశివరాత్రి ఉదయం నాలుగు గంటల నుండి సుప్రభాత సేవ ప్రాతః కాల మరియు ప్రత్యేక శివ పంచాయతన పూజా మరియు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం సామూహిక అర్చనలు జరగనున్నాయి అదేవిధంగా రాత్రి 11 గంటలకు లింగోద్భవ కాలం ఏకాదశ రుద్రాభిషేకం 11 రకాల పండ్ల రసాలతో జరుపబడును అదేవిధంగా రాత్రి 12 గంటలకు శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం జరుపబడుతుంది అదేవిధంగా తేదీ 27-02-2025 ఉదయం 9 గంటలకు స్వామివారికి అన్న అభిషేకం అనంతరం అన్నదాన కార్యక్రమం సాయంత్రం శివపార్వతుల ఉత్సవ విగ్రహాల పురగింపు కార్యక్రమంతో ఇయొక్క మహాశివరాత్రి మహెూత్సవ ఘట్టం ముగియనున్నది.

చరిత్ర ఓల్డ్ నేరేడ్మెట్ మెయిన్ రోడ్ లో ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం అప్పుడు 1925 లో పూర్వీకులు చిన్నగా రేకుల షెడ్డు వేసి శివాలయం నిర్మించడం జరిగింది. అప్పుడు ఈ శివాలయానికి శ్రీ శివ భక్త భజన మందిరం అని నామకరణం చేయడం జరిగింది దాదాపు 60 సంవత్సరాలు వరకు ఒక రేకుల షెడ్యూల్ లోనే ఉండెను ఆ తర్వాత బొంబాయి పెంకలతో మరో నూతన మందిరం అప్పుల్లో నిర్వహించడం జరిగింది ఆ తర్వాత 1980 లో ఇప్పుడున్న నూతన దేవాలయం నిర్మించి కాశీ నుండి పవిత్రమైన శివలింగాన్ని తెచ్చి ప్రతిష్టించడం జరిగింది ఈ యొక్క దేవాలయం పేరు శ్రీ కాశీ విశ్వనాధ దేవాలయముగా నామకరణం చేయడం జరిగింది అప్పటినుండి నేటిదాకా అంచలంచలుగా అభివృద్ధి చెందుతూ దేవాలయంకు ఇక్కడికి వచ్చే భక్తులు ఎలాంటి కోరికలు కోరుకున్న తీర్చే దేవుడని భక్తుల ప్రగాఢమైన విశ్వాసం ఈ దేవాలయం తో పాటు శ్రీ అన్నపూర్ణ దేవి దేవాలయం నవగ్రహ దేవాలయం శ్రీ ముత్యాలమ్మ శ్రీ నల్ల పోచమ్మ మరియు సుబ్రమణ్య స్వామి నాగదేవత పుట్ట ఉండడం ఇక్కడ భక్తి ఫార్వసం పుట్టి పడాల ఉండడం జరిగింది.ఈ యొక్క దేవాలయం ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆలయం ముందు గాలిగోపురం నిర్మాణం తుది దశకు చేరుకుంది ఈ యొక్క గాలిగోపురం ఉగాది తర్వాత ప్రారంభం కానున్నదని భక్తులకు తెలియజేస్తున్నాము.

## ఈర్ల చెరువు పార్క్ - బీర్‌ల చెరువా ?

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



శేరిలింగంపల్లి మంజీర పైప్లైన్ రూట్ లో ని ఈర్ల చెరువు పార్క్ అనారోగ్యకరమైన పరిస్థితుల వల్ల ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారింది. చెరువు అభివృద్ధి కోసం మేయర్ విజయలక్ష్మి దత్తత తీసుకున్నప్పటికీ, పనులు కేవలం శిలాఫలకాలకే పరిమితమయ్యాయి.

**డ్రైనేజీ నీరు నేరుగా చెరువులోకి ఆరోగ్యానికి ముప్పు**

చెరువును సంరక్షించాల్సిన బాధ్యత ఉన్న అధికారులే డ్రైనేజీ నీటిని నేరుగా చెరువులో కలిపేస్తున్నారు. దీంతో భూగర్భజలాలు కలుషితం అవుతున్నాయి. ప్రజలు తాగునీటికి కూడా భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**వాకింగ్ ట్రాక్ లేదు అభివృద్ధి పేరుతో మోసం**

వాకింగ్ ట్రాక్ పూర్తిగా ధ్వంసమై, ప్రజలకు వాడే పరిస్థితి లేదు. మంజూరైన నిధులు ఎక్కడా కనిపించకుండా, కేవలం శిలాఫలకాలకే పరిమితమయ్యాయి. అధికారుల నిర్లక్ష్యం, నిధుల దుర్వినియోగంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.

**చెరువు వద్ద అసాంఘిక కార్యకలాపాలు - బీర్ బాటిళ్లతో నిండిపోయిన ప్రాంగణం**

పర్యావరణ పరిరక్షణ అనే మాటలు మాటలుగానే మిగిలి పోయాయి. అభివృద్ధి లేకపోవడం ఒక్కటే కాదు, పార్క్ పరిసరాలు అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారాయి. ఎటు చూసినా బీర్ బాటిళ్లు, చెత్త కుప్పలు కనిపిస్తున్నాయి.

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు, చెరువు పునరుద్ధరణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని శేర్లింగంపల్లి జనసేన పార్టీ, ఇంచార్జ్ డాక్టర్ మాధవరెడ్డి డిమాండ్ చేస్తోంది. ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హెచ్చరిస్తోంది.

ఈ కార్యక్రమంలో హాఫీజ్ పేట్ డివిజన్ జనరల్ సెక్రటరీ నిరంజన్ , చందా నగర్ డివిజన్ అధ్యక్షులు బి అరుణ్ కుమార్, చందా నగర్ డివిజన్ జనరల్ సెక్రటరీ ఉలిసి శ్రీనివాస్ రావు , , మియాపూర్ డివిజన్ అధ్యక్షులు హరి నాయక్, రమా రాహుల్ వివిధ కో ఆర్డినేటర్ లు, నాయకులు, జన సైనికులు, కాలనీ వాసులు ,పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### మునగాలప్రాథమికఆరోగ్యకేంద్రం పరిశీలన..

### వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలి..

### - సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:





మునగాల:ప్రాథమికఆరోగ్యకేంద్రం సిబ్బంది ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సూచించారు. సోమవారం మునగాల మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సెంటర్ ను పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంసిబ్బంది సమయపాలనపాటించాలని సూచించారు.రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు. రోగులకు దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన కల్పించి. ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు.ఆరోగ్య కేంద్రంలో వసతులు ఉండేలా చూసుకోవాలన్నారు.విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవనిహెచ్చరించారు.ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్యం పై రోగులను అడిగి తెలుసుకున్నారు.

ఈకార్యక్రమంలో మండల తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు,వివిధ మండలస్థాయి అధికారులు హాస్పిటల్ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపిన ప్రైవేట్ కళాశాలల అధ్యాపకులు

- కామారెడ్డి జిల్లా కలెక్టర్ స్పందించాలి..
- తుది జాబితాలో ఉన్న వారి ఓట్లను యధావిధిగా ఉంచాలని నిరసన..
- తెలంగాణ లెక్చరర్ల ఫోరం అధ్యక్షుడు డాక్టర్ బాలు.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు కళాశాలలు పాఠశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు ఉపాధ్యాయుల టీచర్ ఎమ్మెల్సీ ఓట్లను తప్పుడు ఫిర్యాదుతో తొలగించడం జరిగిందని తుది జాబితాలో ఉన్న ఓట్లను ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కేవలం తప్పుడు ఫిర్యాదు ఆధారంగా తొలగించడం సరి కాదని తుది జాబితాలో ఉన్న వారందరినీ ఓటు వేయడానికి అనుమతించాలని ఈ విషయమై కామారెడ్డి జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలని తెలంగాణ లెక్చరర్ల ఫోరం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బాలు అన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ మహేందర్ రెడ్డి పేరుతో తప్పుడు ఫిర్యాదు చేయడం జరిగిందని కొందరు ఎమ్మార్వోలు అవగాహన లోపంతో ప్రైవేటు అధ్యాపకులు ఉపాధ్యాయుల ఓట్లను తొలగించారని,అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేసి తుది జాబితాలో ఓట్లు వచ్చిన తర్వాత ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు, తప్పుడు ఫిర్యాదు చేసిన వారి పైన చర్యలు తీసుకోవాలని ప్రైవేటు ఉపాధ్యాయులు అధ్యాపకులు తమకు అనుకూలంగా ఓటు వేయరని దురుద్దేశంతో ఒక ఉపాధ్యాయ సంఘం వారు ఈ పనిని చేయడం వారి యొక్క అవివేకానికి నిదర్శనం అని అన్నారు, ప్రజాస్వామ్యంలో ఉన్నత విద్యావంతుల ఓట్లను తొలగించడం చాలా బాధాకరమని దీనిపైన జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని అర్హులైన వారందరి ఓట్లను యధాతథంగా ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకుల సంఘం పట్టణ అధ్యక్షుడు నరేందర్ గౌడ్,బీమా గౌడ్,రవి,శ్రీధర్ లు పాల్గొనడం జరిగింది.



## డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క వ్యక్తిగత సహాయకుడి మృతి





కూకట్ పల్లి ఫిబ్రవరి 24 నీలగిరి వార్త

హైదరాబాద్ నుండి ఖమ్మం బయలుదేరి వెళ్లిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సభలు, సమావేశాలు అన్ని రద్దు చేసుకుని ఖమ్మం వెళ్లిన భట్టి విక్రమార్క వ్యక్తిగత సహాయకుడి మరణ వార్తకు తీవ్ర దిగ్భ్రాంతి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తన వ్యక్తిగత సహాయకుడు (పి ఎ) తక్కెల్లపల్లి శ్రీనివాస్ రావు మరణ వార్త విని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన మరణాన్ని వ్యక్తిగత నష్టం గా భావిస్తూ, అన్ని అధికారిక కార్యక్రమాలను రద్దు చేసుకుని ఖమ్మం బయలుదేరి వెళ్ళారు.భట్టి విక్రమార్క శ్రీనివాస్ రావు భౌతిక కాయానికి నివాళులు అర్పించనున్నారు.

ఖమ్మం చేరుకున్న అనంతరం అక్కడ రాత్రి బస చేయనున్నారు. అంతకుముందు శ్రీనివాస్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన డీప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ఉదయం గుండె పోటుతో మరణించిన తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు భౌతిక కాయాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులు అర్పించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ఆ భగవంతుడు మనోధైర్యం కల్పించాలన్నారు. ఆమె అన్నారు.

## మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా హనుమాన్ పతాక ఆవిష్కరణ



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:

మునగాల:మండలపరిధిలోని మహాశివరాత్రి పర్వదినాన సందర్భంగా మునగాల మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయంలో శ్రీ కాశీ మహేశ్వర శ్రీ గోవిందంబ సమేత జగద్గురు వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణం మహెూత్సవము సందర్భంగా సోమవారం మొదటిరోజు దేవారం వెంకటరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు, పాశం భద్రాచలం హనుమాన్ పతాక ఆవిష్కరణ చేసి 47వ వార్షికోత్సవ ఉత్సవ కార్యక్రమాలను ప్రారంభించారు, దేవాలయ అధ్యక్షుడు ఇనుగుర్తి వీరాచారి మాట్లాడుతూ, 26వ తారీకు బుధవారం రాత్రి 9 గంటల 30 నిమిషాలకు శ్రీ జగత్ జనని గోవిందామ పరమ పవిత్ర మూర్తి శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి కళ్యాణ మహెూత్సవం జరుగునని , 27వ తారీకు గురువారం మధ్యాహ్నం 12 గంటలకు అన్న ప్రసాద వితరణ జరుగును అనితెలిపారు,ఈశుభ కార్యమును పెద్ద ఎత్తున భక్తులు వచ్చి విజయవంతంచేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త ముత్యాల సత్యనారాయణ, ప్రధానార్చకులు బాణాల లక్ష్మణ చార్యులు , అనంతోజు సుభాష్ చంద్రబోస్, ముత్యాలకృష్ణ,వేలాది వెంకటప్పచారి, బంగారపు శ్రీనివాస్, ముత్యాల వెంకటేశ్వర్లు, ఎలక ప్రతాపరెడ్డి, ముత్యాల మంగమ్మ, సంధ్య, గోవిందమ్మ, సుజాత, కమిటీసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన కాంగ్రెస్ అధ్యక్షులు



నీలగిరి వార్త ఎల్లారెడ్డి.

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబద్ భూమారెడ్డి గార్డెన్స్ లో పాల్గొన్న గౌరవనీయులు శ్రీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న సన్మానించిన కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్.

## కులగణన రీసర్వే గడువును తప్పని సరిగా పొడిగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

### పొలాస నరేందర్ అధ్యక్షులు రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ప్రభుత్వం నవంబర్ 6 వ తేదీ నుంచి సుమారు 50 రోజుల పాటు చేపట్టిన ఇంటింట సమగ్ర కుటుంబ కులగణన సర్వే నివేదికలో డోర్ లాక్ వలన ఇతరత్ర పనుల వలన ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం తో పాటు కొంత మంది వివరాలు తెలుపుటకు నిరాకరించడం వలన 3.1శాతం సుమారు 16 లక్షల జనాభ వివరాలు సర్వేలో నమోదు కాలేదని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిందని రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ అన్నారు సర్వేలో నమోదు కానీ కుటుంబాల వివరాలను సేకరించుటకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 16 నుండి 28 వ తేది వరకు రీసర్వే చేయుటకు ప్రభుత్వం నిర్ణయం తీసుకొని రీసర్వేను ప్రారంభించడం జరిగిందని నరేందర్ అన్నారు ప్రభుత్వం విధించిన గడువు ఇంకా 4 రోజులే ఉన్నందున ఈ 4 రోజులలో డోర్ లాక్ వలన తప్పిపోయిన కుటుంబాలతో పాటుగా రోడ్డు ప్రక్కన గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న వారి కుటుంబాల వివరాలను మరియు సంచార జాతుల వారి వివరాలను సే కరించుటకు ప్రభుత్వం విధించిన గడువు ఈ నెల 28 వరకు సరిపోనందున మరొక 15 రోజులు గడువును పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పొలాస నరేందర్ కోరారు.

## పాలు కార్యక్రమాలలో బిఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ నియోజక వర్గంలోని వేములవాడ పట్టణంలో జరిగిన "శ్రీ మదేలేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేములవాడ రూరల్ మండలం పోశెట్టి పల్లె గ్రామంలో జరుగుతున్న శ్రీ మల్లికార్జున స్వామి వారి పట్నాల వేడుక ఫాజుల్ నగర్ హాగ్రామంలో జరుగుతున్న ఎల్లమ్మ తల్లి సిద్ధోగ వేడుక చందుర్తి మండలం మూడ పెల్లి గ్రామంలో జరుగుతున్న "శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం సనుగుల గ్రామంలో జరుగుతున్న శ్రీ ఎల్లమ్మ తల్లి సిద్ధోగ వేడుక"ల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ఆలయ శాశ్వత చైర్మన్ జేపీ రావు మండల పార్టీ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య మాజీ సర్పంచులు అనిల్ రావు దమ్మ అంజయ్య వేణు కరుణాకర్ హనుమంత రెడ్డి అనిల్ గౌడ్ హన్మండ్లు లక్ష్మణ్ బాబు శ్రీనివాస్ యాస అంజయ్య, వీరా చారీ ఎగోళం శ్రీకాంత్ పల్లి మనోహర్ మహేష్ మారుపాక ధర్మేంధర్ గడ్డం హన్మాండ్లు గోపు బాల్ రాజ్ మోహన్ యాదవ్ గౌడ సంఘం అధ్యక్షుడు అంజయ్య గౌడ్ అభి గౌడ్ వెంకన్న శ్రీనివాస్ రెడ్డి సతీష్ రెడ్డి సాయి గౌడ్ అంజి మల్లేశం శేఖర్ కిరణ్ విజయ్ యాదవ్ దేవరాజు ప్రవీణ్ ఆంజనేయులు మహేష్ నాగరాజు తదితరులు.

## రాజన్న భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తాం

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్


### అన్నదాన సత్రం, బద్ది పోచమ్మ ఆలయ పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. సోమవారం మహాశివత్రి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి రాజరాజేశ్వర దేవస్థానంలో అన్నదాన సత్రం,రాజన్న జల ప్రసాదాన్ని పరిశీలించారు.. అన్నదాన సత్రంలో వంట గది పరిశీలించారు.. భక్తులను వారి యోగక్షేమాలు, అన్నం కూరలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు.. జల ప్రసాదం వద్ద ఓపెన్ డ్రైన్ ను పూడ్చాలని సూచించారు ఆలయ పరిసరాల్లో శానిటేషన్ ఎప్పటికప్పటికప్పుడు చేయాలని తెలిపారు. అనంతరం బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులను పరిశీలించారు తన వెంట కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నూతన నాయబ్ తహశీల్దార్‌గా లక్ష్మి




ముదిగొండ నీలగిరి వార్త ఫిబ్రవరి 24

ముదిగొండ మండల నూతన డిప్యూటీ తహసీల్దార్‌గా కె లక్ష్మి సోమవారం బాధ్యతలు స్వీకరించారు గతంలో సింగరేణి తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ గా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ మాట్లాడుతూ ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా తమను కలవవచ్చు అని సూచించారు అలాగే మండల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ.. రెవెన్యూ పరమైన సమస్యలతో పాటు ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## 2 ఎకరాల స్థలాన్ని శుభ్రం చేసిన శ్రీ అష్టలక్ష్మి కమిటీ నిర్వాహకులు

### గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

అల్లూరి జిల్లా ఎటపాక మండలం శ్రీ సీతారాముల వారు నడయాడిన ఉష్ణ గుండాల సమీపంలో మార్చి 12 నుంచి 23 వరకు శ్రీ అష్టలక్ష్మి యాగం నిర్వహించే 2 ఎకరాల స్థలాన్ని శ్రీ అష్టలక్ష్మి యాగం వ్యవస్థాపకాచార్యులు శ్రీ పీతాంబరం రఘునాథచార్యులు స్వామీజీ వారి ఆధ్వర్యంలో లోక కళ్యాణం కోసం నిర్వహించే ఈ బృహత్తరమైన కార్యక్రమాన్ని శ్రీ అష్టలక్ష్మి యాగ కమిటీ వారు దగ్గరుండి 2ఎకరాల స్థలాన్ని ప్రోక్లైనర్ ద్వారా జామాయిల్ మోట్లను తొలగించి శుభ్రపరచడం జరిగింది. స్వామీజీ మాట్లాడుతూ, మార్చి రెండవ తేదీ న శ్రీ అష్టలక్ష్మి యాగం నిర్వహించే స్థలములో 108 జంటలతో, నాగలితో దుక్కిని కదిలించి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపకాచార్యులు శ్రీ పీతాంబరం రఘునాథచార్యులు



స్వామీజీ, నక్కా భాస్కరరావు ( రిటైర్డ్ డి ఈ పంచాయతీరాజ్ ) గాదె మాధవరెడ్డి ( పట్టణ సంఘ సేవకుడు ) గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, ముదునూరి జగన్నాథ రాజ్, రాజేంద్రప్రసాద్, తుమ్మలపల్లి ధనేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క

ములుగు నీలగిరి వార్త.

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం లోని కంతనపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ వయసు 29 ఇటీవల కిడ్నీ సమస్యతో బాధపడుతూ చనిపోవడం జరిగింది ,అతని కుటుంబాన్ని ఈరోజు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి నీటి సరఫరా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క పరామర్శించి వారి కుటుంబానికి ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని అదైర్యపడొద్దని వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు.అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ త్వరలోనే కంతనపల్లి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఆపదలో సాపదలో ఎప్పుడు కూడా అండగా ఉండేది పేదల పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీ అని రోడ్లు ఇండ్లు ఇచ్చేది కూడా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి



అప్సర్ పాషా,కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి జాడి రాంబాబు,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,జిల్లా కాంగ్రెస్ నాయకులు గుడ్ల దేవేందర్, జిల్లా మరియు మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి మహిళ ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

### వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, అందుకు తప్పనిసరిగా,బాధ్యతగా డబ్బును పొదుపు చేసి ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఆర్బీఐ వారి వారోత్సవాల్లో భాగంగా ఆర్థిక క్రమశిక్షణ వారోత్సవాలను నిర్వస్తున్నారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వారోత్సవాల పోస్టర్లను కలెక్టర్ అధికారులతో కలిసి విడుదల చేశారు.ఈ వారోత్సవాలు ఈ నెల 24 నుంచి 28 వరకు మహిళలకు ఆర్థిక అక్షరాస్యత, మహిళా శ్రేయస్సు కోసం జిల్లాలోని వివిధ



ప్రాంతాల్లో ఆర్థిక క్రమశిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆర్థిక క్రమశిక్షణ పాటించడం ప్రథమ బాధ్యతగా గుర్తించాలని కోరారు.ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ హావేలి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సంబంధించి ఈ నెల 27న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగానిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి వరంగల్- ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ,ఏపిఓ, సూక్ష్మ పరిశీలకుల రెండవ శిక్షణ కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలను ఉద్దేశించి కలెక్టర్ కీలక సూచనలు చేశారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. ఇదివరకు నిర్వహించిన ఎన్నికల విధులే కదా అని శిక్షణ తరగతులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు ఒకింత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవరిస్తూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27వ తేదీన ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నెంబర్లు అందించి వారిచే ఓటింగ్ జరిపించాలన్నారు. పోలింగ్ కు ఒక రోజు ముందుగానే ఈ



నెల 26వ తేదీన ఉదయం ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల వద్ద అందించే పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాల ని, చెక్ లిస్ట్‌లో పొందుపర్చబడిన దానికి అనుగుణంగా మెటీరియల్ అంతా కేటాయించబడినదా లేదా అన్నది జాగ్రత్తగా సరి చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సామాగ్రిని పరిశీలించుకున్న మీదట తమ బృందంతో కలిసి అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనంలోనే నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎంతో బాధ్యతాయుతంగా, జాగ్రత్తగా పోలింగ్ ప్రక్రియను జరిపించాలన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలో వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పి.ఓ లు, ఏ.పీ.ఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డిఆర్ఓ విజయలక్ష్మి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, ట్రైనింగ్ నోడల్ అధికారి బాలకృష్ణ, సూపరింటెంట్ రంజిత్, ఎన్నికల శిక్షకులు, పిఓలు ఓపీవోలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఎల్.వెంకన్న పరిశోధనకు దక్కిన పేటెంట్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సీకేఎం ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాల జంతు శాస్త్ర విభాగంలో అతిథి అధ్యాపకుడిగా పనిచేస్తున్న డాక్టర్ లునావత్ వెంకన్న 'ఔషధ మొక్కల నుండి తయారుచేసిన రసాయనాల బయ లాజికల్ యాక్టివిటీస్ పై చేసిన పరిశోధనలకు గాను భారత ప్రభుత్వ%శీ% ఇటీవల పేటెంట్ మంజూరు చేసింది. ఈ మేరకు సికేఎం కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి .శశిధర్ రావు డాక్టర్ వెంకన్నను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పరిశోధనలకు పేటెంట్ లభించడం ఎంతో అభినందనీయమని తెలిపారు. ఇలాంటి అంశాలను అధ్యాపక బృందం స్ఫూర్తి గా తీసుకొని సి కె ఎం కళాశాలలో పరిశోధన రంగాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. పేటెంట్ సాధించిన వెంకన్న కేయూ జంతుశాస్త్ర విభాగం ప్రొఫెసర్ మామిడాల ఇస్తా రి పర్యవేక్షణలో పిహెచ్ డి,పిడిఎఫ్ పూర్తి చేశారని తెలిపారు. అదేవిధంగా తెలుగు విభాగంలో అతిథి అధ్యాపకురాలిగా పనిచేస్తున్న ఎం మాధవి అత్యంత ప్రతిష్టాత్మకమైన యుజిసి నెట్ డిసెంబర్ 2024 న జరిగిన పరీక్షలో క్వాలిఫై అయినందుకు సి కె ఎం కళాశాలకు గర్వ కారణం అని ప్రిన్సిపల్ తదితర సిబ్బంది మాధవిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ .ధర్మారెడ్డి, డాక్టర్ వరప్రసాద్, గ్రంథ పాలకులు ఎస్ అనిల్ కుమార్, కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్, సూపరింటెంట్ జి శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, పాషా ,అతిథి అధ్యాపకులు పాల్గొన్నారు.

## బాధితులను ఆదుకున్న ఎల్లారెడ్డి: జీవధాన్ యజమాన్యం



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని నాగిరెడ్డిపేట్ గ్రామంలో మొన్న శనివారం రాత్రి 12 గంటల కు పుల్ల మానెమ్మ పూరిగుడిసె గ్యాస్ సిలిండర్ పేలికాలిపోవడం జరిగింది నగదు ఆరు లక్షల రూపాయలు కాలిపోవడం జరిగింది. తులం బంగారం 20 తులాల వెండి కాలిపోవడం జరిగింది .ఇల్లు కాలిపోయిన బాధితులకు ఎల్లారెడ్డి జీవదాన్ హాస్పటల్ డాక్టర్స్ స్టాఫ్ బాధితులకు ఆర్థిక సాయం చేశారు. వంట సామాగ్రి అన్ని రకాల సామాగ్రి బాధిత కుటుంబానికి అందజేశారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్నె వెంకట్ బోయిని హనుమాన్లు బలరాం ఆనంద్ గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ప్రచార కార్యక్రమంలో దూసుకుపోతున్న మున్సిపల్ చైర్మన్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో ఈరోజు ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ విద్యా సాగర్, కంఠం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాటకుల వినోద్ గౌడ్ పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్సీ ప్రచార కార్యక్రమంలో దూసుకుపోతున్న మున్సిపల్ చైర్మన్



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో ఈరోజు ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ విద్యాసాగర్, కంఠం, పట్టణ అధ్యక్షుడు పాటకుల వినోద్ గౌడ్ పాల్గొనడం జరిగింది.

## జోరుగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మాజీ మున్సిపల్ చైర్మన్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పట్టభద్రుల గడపగడపకు తిరుగుతూ పట్టభద్రులతో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి అభివృద్ధి వారధి పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వూట్కూరిబ్యాలెట్ పేపర్ లో సీరియల్ నెంబర్ 2 పై మొదటి (1) ప్రాధాన్యత వూట్కూరి నరేందర్ రెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో మన ఎమ్మెల్యే మదనన్న మన నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తారన్నారు. ఆయనతో పాటు మాజీ జెడ్పిటిసి సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వర్ గౌడ్ తదితరులున్నారు.

## ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు వరుసగా ఐదు రోజుల సెలవులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ ప్రధాన ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ వరుసగా ఐదు రోజులు సెలవులుగా మార్కెట్ కమిటీ కార్యాలయము సోమవారం ప్రకటన విడుదల చేశారు. 26న మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా, 27న జాగరణ సెలవుగా, 28న అమావాస్య సెలవు, మార్చ్ ఒకటో తేదీన వారంతపు యార్డ్ బందు, రెండవ తేదీన ఆదివారము సెలవుల కారణంగా ఐదు రోజులు మార్కెట్ కు సెలవులు ఉన్నట్లు వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

# అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్ నీలగిరి వార్త.
ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్, రఘునాథపల్లి మండల వాస్తవ్యులు చీమలపాటి మహేందర్ జీ తల్లి చీమలపాటి రాధాబాయి ఇటీవల మరణించగా నేడు వారి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహేందర్ జీ ని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోవిందాద్రి గోశాలలో సామూహిక విష్ణుసహస్ర నామ పారాయణం..

**- గోమాతల చెంతన ఏకాదశి వేళ సామూహిక పఠనం**



వరంగల్ సిటీ, నీలగిరి వార్త.
సకల దేవతలకు ఎంతో ఇష్టమైన విష్ణుసహస్ర నామం 1000 నామాలతో కూడుకున్న విష్ణుసహస్ర నామంగా ప్రతీతి. భక్తున్ని భగవంతునికి దగ్గరగా చేసి కోరుకున్న కోరికలు తీర్చి మనఃశాంతిని అందించే అతి సులువైన ఖర్చు లేని మార్గంగా విష్ణు సహస్రనామ పఠనాన్ని చెప్పవచ్చు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన వరంగల్ నగరానికి చెందిన విష్ణుసహస్ర నామం గ్రూప్ సభ్యులు గిర్మాజీపేటలోని గోవిందాద్రి గోశాలలో సామూహిక పారాయణం లాంఛనంగా ప్రారంభించారు. గోమాతల చెంతన ప్రతి ఏకాదశి రోజున ఉదయం 9 గంటలకు సామూహికంగా పారాయణం చేస్తూ స్వామివారి సేవలో సభ్యులు తరిస్తున్నారు. 100 సార్లు విష్ణుసహస్ర నామ పారాయణం చేస్తే ఎంత ఫలితమో ఒక్క ఏకాదశి రోజున పారాయణం చేస్తే అంత ఫలితం దక్కుతుందని, 100 సార్లు ఏకాదశి రోజున పారాయణం చేస్తే ఎంత ఫలితమో ముక్కోటి దేవతలు కొలువైన గోమాతల సన్నిధిలో ఒక్కసారి పారాయణం చేస్తే అంత ఫలితం ఉంటుందని విష్ణుసహస్ర నామం గ్రూప్ సభ్యుల ప్రగాఢ విశ్వాసం. అదేవిధంగా పూరి జగన్నాథుని ఆలయంలో ప్రతినిత్యం పారాయణం చేసే విష్ణుసహస్ర నామంను ప్రత్యక్షంగా ప్రతి రోజు స్వయంగా గోమాత వచ్చి శ్రద్ధగా ఆలకించే విషయం జగమెరిగిన సత్యమే. గోవిందాద్రి గోశాలలో పూజారి లక్ష్మణస్వామి సహకారంతో గర్నెపల్లి సుధాకర్, విష్ణుసహస్ర నామ గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ఆధ్యాత్మిక వాతావరణంలో ఏకాదశి వేళ ఈ పారాయణం నిర్వహిస్తున్నారు. ప్రతి ఏకాదశి రోజున దాతల సహాయ సహకారాలతో స్వామివారికి నైవేద్యం సమర్పించి దాతల పేరున ప్రసాద వితరణ చేస్తున్నారు. ఈ పారాయణంలో సభ్యులు శార్వాణి, మాధవి, లావణ్య, శివప్రసాద్, డి.పూర్ణ, వెంకటేశ్వర్లు, బుచ్చన్న, ప్రవీణ్, రామేశ్వర్, హరిప్రసాద్, విజయ్ కుమార్, రవీందర్, రమేష్, అశోక్, శంకర్ లతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటూ సహస్ర నామాలు పఠిస్తూ స్వామివారి సేవలో తరిస్తున్నారు.

# వన్యప్రాణుల సంరక్షణకు కట్టుబడి ఉన్నాం.

**8వ రాష్ట్ర వన్యప్రాణుల సంరక్షణ బోర్డు సమావేశంలో మంత్రి కొండా సురేఖ**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ అధ్యక్షతన సోమవారం రాష్ట్ర సచివాలయంలో 8వ రాష్ట్ర వన్యప్రాణుల సంరక్షణ బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వన్యప్రాణుల సంరక్షణ, అటవీ, పర్యావరణ పరిరక్షణ అంశాలకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వన్యప్రాణుల సంరక్షణ విషయంలో ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని స్పష్టం చేశారు. అటవీ, జీవవైవిధ్య నిర్వహణ మెరుగుపరిచే దిశగా నిపుణుల సూచనలను ఆమె స్వాగతించారు. 7వ %ాదీఔా% సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించిన మంత్రి.. జాతీయ వన్యప్రాణుల సంరక్షణ మండలి (%చీదీఔా%) సమీక్షకు పంపిన పలు రాష్ట్ర ముఖ్య ప్రాజెక్టులపై ఆరా తీసారు. సమావేశంలో ప్రధాన అటవీ సంరక్షణాధికారి మాట్లాడుతూ 1972 వన్యప్రాణుల సంరక్షణ చట్టం ప్రకారం రాష్ట్ర వన్యప్రాణుల సంరక్షణ బోర్డు ఏర్పాటు తప్పనిసరిగా జరగాల్సిన అంశమని వివరించారు. %+.ా. వీం. చీశీ%. 52, 02.12.2024 ద్వారా తెలంగాణలో %ాదీఔా% అధికారికంగా ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.
సమావేశంలో తీసుకున్న ప్రధాన నిర్ణయాలు.

1. పోచారం వన్యప్రాణుల అభయారణ్యం నుంచి వెళ్లే మెదక్-యల్లారెడ్డి రహదారి విస్తరణకు అనుమతి మంజూరు.
2. అటవీ ప్రాంతాల్లో %ాఖీజ% లైన్ల ఏర్పాటు ప్రతిపాదనలపై చర్చ.
3. ములుగులో 11 కేవీ విద్యుత్ సబ్-స్టేషన్ నిర్మాణం, నాగార్జునసాగర్ డివిజన్‌లో పెద్దగట్టు ఎత్తిపోతల పథకానికి అనుమతి.
4. యానిమల్ పాసేజ్‌ల మార్పుల కోసం 18 ప్రతిపాదనలు, మొబైల్ టవర్ల కోసం 13 ప్రతిపాదనలపై సమీక్ష. %చీదీఔా%కి పంపే ముందు అవసరమైన సవరణలపై చర్చ.
5. మీ-సేవ ద్వారా యానిమల్-మ్యాన్ కాంఫ్లిక్ట్ బాధితులకు పరిహారం చెల్లించడానికి కార్పస్ నిధి గురించి చర్చించారు.
6. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌ల నుంచి 1,088 కుటుంబాల పునరావాసం వివరాల పై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి.
7. కమ్యూనిటీ ఆధారిత ఎకో టూరిజం ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష. అలాగే కవ్వాల్ టైగర్ రిజర్వ్‌లో భారీ వాహనాల రాకపోకలపై నిషేధాన్ని తొలగించే అంశాల పరిశీలన.
8. రాష్ట్రవ్యాప్తంగా జంతు ప్రదర్శనశాలలు, జాతీయ పార్కులు, ఇంకా పట్టణ పార్కుల అభివృద్ధి కోసం ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని మంత్రి సూచన. స్థానిక సేంద్రీయ చెట్లను ప్రాధాన్యతగా పెంచి, సహజ అటవీ వ్యవస్థను పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

సమావేశం చివర్లో బోర్డు సభ్యుల సూచనలను మంత్రి కొండా సురేఖ అభినందించారు. ఈ సమావేశంలో %ాదీఔా% సభ్యులు, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, రామ్‌దాస్ నాయక్, ముఖ్య కార్యదర్శి నదీమ్, %ాజజఖీ% దోబ్రియాల్, ఎలు సింగ్, మంత్రి పీఎస్ %మీూా% సోమరాజు, %ాూణ చీ% సుమంత్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రజా వినతుల పరిష్కారం పై దృష్టి సారించండి

**బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
ప్రజా వినతుల పరిష్కారం పై దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా.
1.ఇంజనీరింగ్....13
2.హెల్త్ %ఉ% సానిటేషన్.....08
3.ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)...10
4.టౌన్ ప్లానింగ్....33



5.మంచినీటి సరఫరా.......01.      మొత్తం = 65
ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, బయలజిస్ట్ మాధవ రెడ్డి హెచ్ ఓ లు రమేష్, లక్ష్మారెడ్డి ఇన్చార్జి సి పి రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రాజేశ్వర్, పన్నుల అధికారి రామకృష్ణ, పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యంగా బడ్జెట్ కేటాయింపులు

**మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలో బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆధ్వర్యంలో బడ్జెట్ పై సమావేశం వరంగల్ చౌరస్తా %ఖ%- కన్వెన్షన్ లో వరంగల్ జిల్లా బడ్జెట్ కన్వీనర్ ముత్తిరెడ్డి కేశవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన లివికసిత్ భారత్ - వికసిత్ బడ్జెట్‌బి2025 సమావేశంలో ముఖ్యవక్తగా లిభువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ విచ్చేసి, వారు మాట్లాడుతూ వికసిత్ భారత్ లక్ష్యంగా బడ్జెట్ కేటాయింపులు జరిగిదని 12లక్షల వరకు పన్ను మినహాయింపు, 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు చేసిందని అన్నారు. వికసిత్ భారత్ బడ్జెట్ 2025-2026 కేంద్ర బడ్జెట్ పై మేధావుల సదస్సులో పాల్గొనడానికి వచ్చిన బూర నర్సయ్య గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశస్థితిగతిని మార్చే విధంగా అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయన్నారు. అభివృద్ధి పెట్టుబడుల సాధన లక్ష్యంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ అద్భుతమైన బడ్జెట్ ని రూపొందించింది అన్నారు. 12 లక్షల వరకు పన్ను మినహాయింపు కోట్లాది మందికి ఊరట నిచ్చే అంశమని బడ్జెట్లో అనే వర్గాలకు న్యాయం జరిగే కేటాయింపులు ఉన్నాయన్నారు. రక్షణ, విద్య, వైద్యం, వ్యవసాయం, స్కిల్ డెవలప్మెంట్ కు ఎంతో ప్రాధాన్యత ఇచ్చానన్నారు తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే స్వచ్ఛత నిజాయితీ ప్రశ్నార్థకమన్నారు. బీసీల్లో ముస్లింలను కలిపి మతపరమైన రిజర్వేషన్లు ఆపాదించి బీసీలకు అన్యాయం చేస్తున్నారని ప్రజలు ఆలోచించాలన్నారు. కేంద్రం బీసీల కోసం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టి పనిముట్లు నాలుగు అందిస్తున్నట్లు తెలిపారు. బిజెపి ప్రభుత్వం డాక్టర్ అంబేద్కర్ను అన్ని విధాల గౌరవించేలా ఆయన ఉన్న ప్రదేశాలను పంచతీర్థాలుగా అభివృద్ధి చేస్తున్నదన్నారు. బిజెపి అధికారంలోనే అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చిందని, 2025-2026 బడ్జెట్ పేద మధ్య అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేదిగా ఉందని కేంద్ర ప్రవేశం పెట్టిన బడ్జెట్ అంబేద్కర్ నివాళులుగా పరిగణించాలన్నారు. జన్ దన్ యోజన పథకంతో 80కోట్ల



మంది బ్యాంకింగ్ కు అనుసంధానం అయ్యారన్నారు. అందులో 80శాతం మహిళలు ఉన్నారాని,కోవిడ్ సమయంలో ప్రారంభించిన గరీబ్ కళ్యాణ్ యోజన పథకంతో పేదలకు ఇప్పటికి ఉచిత బియ్యం అందుతుందన్నారు. పీఎం అవాస్ యోజన పథకంతో పేదలకు ఇళ్ళు పంపిణి జరుగుతుందన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకంతో పేదలకు వైద్యం అందుతుందన్నారు. రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేయకుండా పేదలను వంచిస్తుందన్నారు. జలజీవన్ మిషన్ కింద కేంద్రం మంజూరు చేసిన ప్రతి ఇంటికి నల్ల కనెక్షన్లను కేంద్రం అందిస్తుందన్నారు. స్వచ్ఛభారత్ పథకంతో పాటు రైతుల పెట్టుబడి సాయం కింద పదివేల రూపాయలను రైతులకు అందిస్తుందన్నారు. అసంఘటిత కార్మికులకు ఈ-శ్రమ్ కార్డులు,యువశక్తి లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు కోట్లాది రూపాయలు కేంద్రం విడుదల చేస్తుందన్నారు.దేశవ్యాప్తంగా ఐఐటీలు, ఎయిమ్స్ వైద్యశాలలో, ఫసల్ బీమా యోజన పథకాలు గోకుల్ మిషన్ పథకం కింద గోవులను అందించిందన్నారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు, గ్యాస్ కనెక్షన్లు పేదలకు స్వల్ప మాత్రం రేట్లకు ఔషధాలు అందించే విధంగా జన ఔషధీ కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ వికసిద్భారత్ లక్ష్యంగా ముందుకు వెళుతుందని అన్నారు. బడ్జెట్ కేటాయింపులు ప్రతి పక్షాలకు కొన్ని వర్గాలకు భయం కలిగించిందని బూర నర్సయ్య గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతి రెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ కమిషనర్ ప్రభాకర్ అడ్వకేట్ రమేష్ వ్యాపారస్తులు మేధావులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
సోమవారం 29వ డివిజన్లోని పాపయ్యపేటలో ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం శివ పంచాయతన క్షేత్రంలో శ్రీ మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం 11:46 నిమిషములకు ఆలయ పూజారి కక్కిరేణి కృష్ణమూర్తి చేతులమీదుగా శ్రీ శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా చేయడం జరిగింది. మంగళవారం ఉదయం శ్రీ వల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అభిషేకాలు .
బుధవారం రోజున ఉదయం నాలుగు గంటలకు శ్రీ స్వామివారికి విశేష ఫల పుష్పాభిషేకాలు. సాయంత్రం 6 గంటలకు ఫల పుష్ప అలంకరణలో శ్రీ స్వామివారి దర్శనం, అదేవిధంగా రాత్రి 12 గంటల సమయంలో లింగోద్భవ సమయమున మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని. గురువారం ఉదయం పదిన్నర గంటలకు శ్రీ స్వామివారికి అన్న పూజా కార్యక్రమం నిర్వహించి ప్రసాద వితరణ చేయడం జరుగుతుందని ఆలయ పూజారి కక్కిరేణి కృష్ణమూర్తి, ఈవో శేష భారతి లు మహాశివరాత్రి ఉత్సవముల వివరాలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది నవీన్, ప్రశాంతు,లుస్థానిక పెద్దలు శ్రీరాముల సురేష్, గుండు



కళ్యాణ్, గుండు కిరన్, మాడిశెట్టి రాజు, వాసం రజిత రమేశ్, రాచర్ల సమ్మయ్య, పెద్ది కుమారస్వామి, కూరగాయల రాజు, రాముల బుచ్చిరాజు,గుండు కేదారి, రాముల దుర్గా భవాని బుచ్చిరాజు.
దుబ్యాల కృష్ణ, సింగారపు చిన్న, శివ, సతీష్, తదితరులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని విజయ వంతం చేయడం జరిగింది అనంతరం అన్న ప్రసాద వితరణ సుమారు 900 మందికి పంపిణీ చేయడం జరిగిందని
కార్యక్రమ నిర్వాహకులు దేవాలయ భూమిలో త్వరలోనే శ్రీ స్వామి వారి కళ్యాణమండపం నిర్మాణం చేయడానికి అనుమతులు వచ్చి ఉన్నందున దాతలు నిర్మాణ కార్యక్రమాలకు వారి వారి సహాయ సహకారాలు నిర్మాణనికి సంబంధించిన వస్తురూపేనా కానీ ,ధన రూపేనా కానీ , నిర్వాహకులకు అందించి తగు రసీదు పొందగలరని అదేవిధంగా ఈ నిర్మాణములో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలనితెలియజేయడం జరిగింది.

# బిర్యానీ పాయింట్ ఫర్నిచర్ స్వాధీనం




**దీర్ఘకాలం ఆస్తి పన్ను చెల్లించని యాజమాన్యం**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
బల్దియాకు రెండు సం.లుగా బకాయి పడి ఉండి ఆస్తి పన్ను చెల్లించని బిర్యానీ పాయింట్ ఫర్నిచర్ ను స్వాధీనం చేసుకున్నట్లు బల్దియా డిప్యూటీ కమిషనర్ (అడ్మిన్) రాజేశ్వర్ తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఖాజీపేట రైల్వే స్టేషన్ సమీపం లో కే ఆర్ రెడ్డి బిర్యాని సెంటర్ పేరు తో వ్యాపారం చేస్తూ సుధీర్ఘ కాలం పన్నులు చెల్లించకుండా (ఆరియర్స్)నిర్వహిస్తున్న సదరు యాజమాన్యం వారికి పన్నులు చెల్లించాలని కోరుతూ పలు మార్లు విజ్ఞప్తి చేయడం జరిగిందని కమిషనర్ ఆదేశం మేరకు పన్నులు చెల్లించాలని నోటీసు లు అందజేయడం జరిగిందని అయినప్పటికీ పన్నులు చెల్లించని కారణం గా బిర్యాని పాయింట్ ఫర్నిచర్ ను సోమవారం స్వాధీనం చేసుకోవడం జరిగిందని డి సి తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆర్ ఓ యూసూఫొద్దీన్ ఆర్ ఐ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సారీ ఫంక్షన్ హాజరై చిన్నారిని ఆశీర్వదించిన మంత్రి



ములుగు నీలగిరి వార్త.
ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలోని కంతనపల్లి గ్రామంలో తమ్ముడు కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిన చింత సుధాకర్ కూతురు సౌమ్య సారీ ఫంక్షన్ కు ముఖ్య అతిథిగా హాజరయ్యి చిన్నారిని ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి నీటి సరఫరా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అప్సర్ పాషా,కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి జాడి రాంబాబు,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,జిల్లా కాంగ్రెస్ నాయకులు గుడ్ల దేవేందర్, జిల్లా మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడారం సమ్మక్క సారక్కలను దర్శించుకున్న వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
సోమవారం మేడారంలో సమ్మక్క సారక్కలను దర్శించుకొని వరం గల్ జిల్లా ప్రజలు సుఖ శాంతుల తో ఉండాలని మొక్కులు సమర్పిం చినట్లు వరంగల్ గ్రేటర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి తెలిపారు.



# దత్త క్షేత్రంలో మహా శివరాత్రి వేడుకలు

**నేడు గిరిజా కళ్యాణం.**

**రేపు రుద్ర హెూమం అభిషేకంలు.**




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
నగరం లోని శ్రీ గణపతి సచ్చిదానంద వరద దత్త క్షేత్రం లో మహా శివరాత్రి వేడుకలు రెండు రోజులు పాటు అత్యంత వైభవం గా నిర్వహించడం జరుగుతుంది అని వరంగల్ దత్త క్షేత్రం ఎక్సక్యూటివ్ ట్రస్టి వైవీ వామన్ రావు ఒక ప్రకటన లో తెలిపారు.. మంగళవారం ఉదయం 10 గంటలకు శ్రీ సచ్చిదా నాందేశ్వరా



సదాశివుడు సన్నిధిలో శ్రీ గిరిజా కళ్యాణం జరుగుతుంది అనంతరం అందరికి భోజనం ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు బుధవారం ఉదయం 8 గంటల నుండి సామూహికంగా అభిషేకం లు సాయంత్రం 6 గంటలకు రుద్ర హెూమం.. పూర్ణహుతి అర్ధరాత్రి లింగోదభవ సమయం లో స్వామి వారికీ విశేష్ అభిషేకం.. సుగాందా.. పల రస అభిషేకంలు.. అలంకరణ.. నైవేద్య నివేదన.. జరిగిన అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాద వితరణ జరుగునని వామన్ రావు తెలిపారు.

# ఆత్మకూర్‌లో 62కిలోల గంజాయి పట్టివేత



హనుమకొండ నీలగిరి వార్త.
అక్రమంగా ఒడిషా నుండి సూరత్ కు తరలిస్తున్న ముగ్గురు గంజాయి స్మగ్లర్ల ను అరెస్ట్ చేసిన ఆత్మకూర్ పోలీసులు అరెస్ట్ చేశారు వీరి నుండి 31లక్షల విలువైన సుమారు 62కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో ముగ్గురు ఒడిషా రాష్ట్రనికి చెందిన వారిగా గుర్తించడం జరిగింది. ప్రస్తుతం మరో నిందితుడు పరారీ లో ఉన్నట్లు ఆత్మకూర్ ఇన్స్ స్పెక్టర్ సంతోష్ వెల్లడించారు.